Follow: @ANNTELUGU

ANN తెలుగు

27-01-2026

# మహా పత్రిక

మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 31 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్



## జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- మంత్రి శ్రీధర్ బాబు

02



## బండ్ల గణేశ్‌కు నారా లోకేశ్ ఫోన్

- ఆరోగ్యస్థితిపై ఆరా

02



## ప్రభాస్ 'స్పిరిట్'లో చిరంజీవి?

- 15 నిమిషాల పవర్ ఫుల్ రోల్

02



# కర్తవ్య పథ్‌లో ఉప్పొంగిన దేశభక్తి

## అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

### రాష్ట్రపతి పతాకావిష్కరణ.. అమరవీరులకు మోదీ నివాళి

**ఢిల్లీ, మహా :** దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగిన పరేడ్‌లో.. భారత్ తన రక్షణ సామర్థ్యాన్ని ప్రపంచం ముందు ప్రదర్శించింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఈసారి ప్రత్యేకత. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు. మిగతా 2లో



## హార్వర్డ్ కెనెడీ స్కూల్లో స్టూడెంట్‌గా సీఎం రేవంత్‌రెడ్డి

**మహా:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా ప్రతిష్టాత్మకమైన హార్వర్డ్ కెనెడీ స్కూల్‌లో తన ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌ను ఉత్సాహంగా ప్రారంభించారు. రాష్ట్ర పాలనలో ఆధునిక దృక్పథాన్ని అలవర్చుకునే దిశగా ఆయన ఈ శిక్షణలో పాల్గొన్నారు. 'లీడర్ షిప్ ఇన్ ది ట్వంటీఫస్ట్ సెంచరీ' కోర్సులో సీఎం పాల్గొన్నారు. ఉదయం 7 గంటల నుంచే తరగతులు ప్రారంభమై, సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతున్నాయి.



## రూ.400 కోట్లతో తిరుపతి రావాల్సిన కంటైనర్ దోపిడీ

### గోవా కర్నాటక సరిహద్దుల్లో సంచలనం స్పందించిన కర్ణాటక హోంమంత్రి

**మహా:** రూ. 400 కోట్లను తరలిస్తున్న కంటైనర్‌ను దొంగిలించినట్లు మహారాష్ట్ర పోలీసులు తెలిపారని కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర పేర్కొన్నారు. గోవాకర్ణాటక సరిహద్దుల్లోని చర్లకొండ మార్గంలో రూ. 400 కోట్లను తరలిస్తున్న కంటైనర్‌ను దోపిడీ దొంగలు దారి మళ్లించిన వ్యవహారంపై ఆయన స్పందించారు. బాధితులు కర్ణాటక పోలీసులకు ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేయడానికి సిద్ధమని, ఈ ఘటనలో వాస్తవాలు మిగతా 2లో

## నేడు బ్యాంకుల సమ్మె

### స్తంభించనున్న సేవలు

### వారానికి 5 రోజుల పని కోసం ప్రభుత్వ బ్యాంకుల సమ్మె



**మహా:** దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలకు మంగళవారం అంతరాయం కలగనుంది. వారానికి ఐదు రోజుల పనిదినాలు డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. మిగతా 2లో

## బీజేపీకి ఆరూరి రమేష్ గుడ్ బై

### త్వరలో సొంతగూటికి

వరంగల్, మహా : వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ బీజేపీకి రాజీనామా చేశారు. త్వరలోనే భారత రాష్ట్ర సమితిలో చేరనున్నట్లు ప్రకటించారు. నిరుడు లోక్‌సభ ఎన్నికల్లో భాజపా నుంచి పోటీ చేసిన రమేశ్ ఓడిపోయారు. గతంలో బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రమేశ్.. ఎన్నికల ముందు భాజపాలో చేరారు. ఇప్పుడు మళ్లీ సొంతగూటికి చేరనున్నారు.



# జమిలికి జై

## పునర్విభజన పక్కా

- కొత్త నియోజకవర్గాల్లోనే.. ఎలక్షన్ వార్
- నేడు అఖిలపక్ష భేటీలో కేంద్రం ప్రతిపాదించే అవకాశం
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కీలక నిర్ణయాలు
- రేపటి నుండి పార్లమెంట్ సమావేశాలు
- మహిళా రిజర్వేషన్లు ఖాయమంటున్న నేతలు
- తెలుగురాష్ట్రాల్లో పెరగనున్న నియోజకవర్గాలు

02

**హైదరాబాద్ -మహా :** తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా రాజకీయ రూపురేఖలు మారనున్నాయి. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనతో 2029 ఎన్నికలు సరికొత్తగా జరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. గత కొన్నేళ్ళుగా చర్చలో ఉన్న జమిలి ఎన్నికలతో పాటుగా నియోజకవర్గాల పునర్విభజన దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. దీనిపై కేంద్రం సీరియస్ గా కీలక కసరత్తు చేస్తోంది. ఇప్పటికే జమిలి ఎన్నికల పైన నియమించిన జేపీసీ తమ అభిప్రాయాలను స్పష్టం చేసింది. ఈ ఏడాది అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండటంతో... అవి పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

## అమరావతి రాజధానికి చట్టబద్ధత

అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చట్టబద్ధంగా నిర్ణయించే బిల్లు రూపకల్పన జరుగుతోందని, బడ్జెట్ సమావేశాల్లోనే దీనిని ప్రవేశపెడతారని ఆ వర్గాలు తెలిపాయి. సమావేశాల మొదటి రోజే జరగనున్న కేంద్ర క్యాబినెట్ భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. మంత్రివర్గ భేటీతో పాటుగా ఈ నెల 27న నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం తన ప్రతిపాదనలను ప్రతిపక్షాలకు వివరించనుంది. 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో పునర్విభజన దిశగా అడుగులు పడతాయా అన్న దానిపై ఆసక్తి నెలకొంది.

## తెలంగాణలో నియోజకవర్గాల పెంపు ఖాయం

లోక్ సభతో కలిపే అసెంబ్లీ ఎన్నికలు

బిజెపి ఎంపీ కె.లక్ష్మణ్

02



## గ్లోబల్ స్కిల్ హబ్‌గా తెలంగాణ

### గణతంత్ర వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**హైదరాబాద్, మహా:** మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ ముందుకు సాగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. రైజింగ్ తెలంగాణ2047 సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుందని తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనికుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అమర జవాన్లకు గవర్నర్, సైనికాధికారులు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డిలు పాల్గొన్నారు. గణతంత్ర వేడుకల దృష్ట్యా పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన గవర్నర్, ప్రజా ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని పేర్కొన్నారు. హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ ఉందన్న ఆయన, రాష్ట్రాన్ని మూడు ఎకానమీ జోన్లుగా విభజించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంచేందుకు తెలంగాణ సర్కారు కృషి చేస్తుందన్నారు. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చామని, ప్రజా ప్రభుత్వం ఇప్పటి వరకు 62 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని వివరించారు.

**భూ వివాదాల పరిష్కారానికి భూభారతి**

భూ వివాదాలు పరిష్కరించే విధంగా భూభారతి చట్టం తెచ్చినట్లుగా గవర్నర్ వివరించారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. మిగతా 2లో

# అమరావతిలో తొలిసారిగా రిపబ్లిక్ డే

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ అబ్దుల్ నజీర్

### ప్రపంచంతో పోటీ పడేలా ఏపీ అభివృద్ధి



అమరావతి, మహా : ఏపీ రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. జాతీయ పతాకాన్ని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆవిష్కరించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు, నారాయణ, కొల్లు రవీంద్ర తదితరులు హాజరయ్యారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరేడ్‌లో పాల్గొన్న 11 దళాల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర ప్రగతిని చాటేలా 22 శకటాలను ప్రదర్శించారు. గణతంత్ర వేడుకలను చూసేందుకు రాజధాని ప్రాంత రైతులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. "తొలిసారి రాజధాని అమరావతిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్నాం. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న వారితో శుభ క్షణాన్ని పంచుకోవడం గర్వకారణం. గతంలో రాజధాని నిర్మాణం ఆగిపోయింది. మిగతా 2లో

# విదేశాల్లో సీఎం రేవంత్

## భట్టి, ఉత్తమ్ సహా నలుగురు కీలకమంత్రుల భేటీ

### సింగరేణి అంశంపైనే సీరియస్ చర్చ

### ఢిల్లీలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్.. భేటీ తప్పేమీ కాదు

**మహా:** ప్రజా భవన్‌లో నలుగురు మంత్రులు అత్యవసరంగా భేటీ స్టేట్ పాలిటిక్స్ లో చర్చనీయాంశంగా మారింది. సోమవారం సాయంత్రం లోక్‌భవన్‌లో ఎట్‌హోం ముగిసిన అనంతరం నలుగురూ ఒకే కారులో ప్రజా భవన్‌కు వెళ్లారు. సింగరేణి అంశం రాష్ట్రంలో తీవ్ర చర్చకు దారితీసిన నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉన్నారు. నైనీ కోల్ టెండర్స్‌పై గవర్నర్‌ను కలిసేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో నలుగురు మంత్రులు అత్యవసరంగా సమావేశం కావడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు.



మరోవైపు సీఎం రేవంత్ సోమవారం హార్వర్డ్ యూనివర్సిటీ తరగతులకు హాజరయ్యారు.

**మంత్రుల భేటీ తప్పేమీ కాదు**

రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై సీఎం రేవంత్ రెడ్డి విదేశాల నుంచి వచ్చిన తర్వాత హైకమాండ్‌తో చర్చిస్తామని మిగతా 2లో

## నేడు గవర్నర్‌ను కలవనున్న కేటీఆర్ బృందం

సింగరేణి టెండర్లలో కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ ఆరోపణ

వివరాలు 2లో

## ఫుట్‌బాల్ మైదానంలో నరమేధం

### మెక్సికో ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో గన్‌మన్ల దాడి

### కాల్పుల్లో 11 మంది మృతి, 12 మందికి గాయాలు

**మెక్సికో:** మెక్సికోలో మరోసారి తుపాకులు గర్జించాయి. ఓ ఫుట్‌బాల్ మ్యాచ్ ముగిసిన వెంటనే సాయుధులైన దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది గాయపడ్డారు. దేశ మధ్య ప్రాంతంలోని గ్వానాజువాటో రాష్ట్రంలోని సలమాంకా నగరంలో ఆదివారం ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. మిగతా 2లో



# జమిలికి జై

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ సారి కీలక నిర్ణయాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లోనే దేశ వ్యాప్తంగా లోక్ సభ.. అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహించే యోచనతో తీసుకొచ్చిన జమిలి ఎన్నికలపై బిల్లును అధికారపక్షం ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఈ బిల్లుపై ఏర్పాటైన పార్లమెంటు సంయుక్త కమిటీ నివేదికను కూడా ఈ సమావేశాల్లోనే సమర్పించ నున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభం కానున్నాయి. జమిలి ఎన్నికల తోపాటు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన. దీనికి సంబంధించి బిల్లును కూడా ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని ఉన్నతస్థాయిలో చర్చ జరుగుతోంది. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి.. ఆమోదం లభిస్తే ఇక దేశ వ్యాప్తంగా ఒకే సారి ఎన్నికల నిర్వహణ పైన కసరత్తు ప్రారంభం కానుంది. ఇప్పటికే లా కమిషన్ సైతం తమ అభిప్రాయం వ్యక్తం చేసింది.

**ఐదురాష్ట్రాల ఎన్నికలు పూర్తవగానే..**

నియోజకవర్గాల పునర్విభజన , జమిలి ఎన్నికలపైన మరోసారి చర్చ మొదలైంది. 2029 ఎన్నికల నాటిమి జమిలి సాధ్యం కాదనే అభిప్రాయం ఇంతకాలం ఉండగా, సాధ్యమేనని బిజెపి కేంద్రనేతలు ఇపుడు అంటున్నారు. అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు ప్రారంభం కానుంది.

# గ్లోబల్ స్కిల్ హబ్‌గా తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)



ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. సన్నవడ్లపై క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్‌ను చెల్లిస్తున్నామన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. గతేడాది నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ బుక్‌లో చోటు దక్కిందని పేర్కొన్నారు. రైతులకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న గవర్నర్, మేడారం అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించామన్నారు.

**విద్య, వైద్యం ప్రాధాన్యతలుగా..**

ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చందుకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లుగా పేర్కొన్నారు. రాష్ట్రంలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నారని చెప్పారు. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. 27 ఎకరాల్లో రూ.2 వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్న ఆయన, విద్య, వైద్యాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతలుగా తీసుకుందని జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. విద్యార్థులకు సమాన అవకాశాల కోసమే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామన్నారు. మహిళలు ఇప్పటికే రూ.200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గవర్నర్ తెలిపారు. మహిళలను పెట్రోల్‌బంక్‌లు, ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులుగా చేశామన్నారు. బ్యాంక్ రుణాల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చేందుకు కార్యాచరణ చేపట్టామని వెల్లడించారు.

**హ్యామ్ విధానంలో రోడ్ల అభివృద్ధి**

7,450 కి.మీ పంచాయతీ రోడ్లను ప్రభుత్వం అభివృద్ధి చేయనుందని జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. తొలిదశలో రోడ్ల కోసం రూ. కోసం రూ.11,399 కోట్లు కేటాయించామన్నారు. హ్యామ్ విధానంలో 12 వేల కి.మీ. రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లుగా వెల్లడించారు. నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లుగా వివరించారు. హిల్ట్ పాలసీ ద్వారా కాలుష్య పరిశ్రమలను సిటీ వెలుపలకు తరలించనున్నట్లుగా తెలిపారు. చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. 27 ఎకరాల్లో రూ.2 వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నట్లుగా గవర్నర్ వివరించారు.

# కర్తవ్య పథ్‌లో ఉప్పొంగిన దేశభక్తి

(మొదటిపేజీ తరువాయి)

స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్ అనే ఇతివృత్తంతో ఈసారి కవాతులో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్య పథ్‌పై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రాలు, యూటీలు, కేంద్ర శాఖలకు చెందిన 31 శకటాలను ప్రదర్శిస్తున్నారు.

**అమరవీరులకు ప్రధాని నివాళులు**

అంతకుముందు గణతంత్ర దినోత్సవం వేళ దేశం కోసం పోరాడిన అమరవీరులకు ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. తొలుత ఢిల్లీలోని వార్ మెమోరియల్ వద్దకు వెళ్లిన ప్రధానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, త్రివిధ దళాధిపతులు స్వాగతం పలికారు. తర్వాత వార్ మెమోరియల్ వద్దకు చేరుకున్న ప్రధాని మోదీ పుష్పాంజలి సమర్పించారు. దేశం కోసం పోరాడిన వీరులకు, త్రివిధ దళాల అధిపతులతో కలిసి వందనం చేశారు. తర్వాత అక్కడి పుస్తకంలో తన సందేశం రాశారు.


# విదేశాల్లో సీఎం రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఢిల్లీలో పీసీసీ అధ్యక్షులతో సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ భేటీ అయ్యారు. సమావేశం అనంతరం మహేశ్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. సీఎం విదేశాల్లో ఉన్నప్పుడు పరిపాలన అంశం విషయంలో మంత్రులు సమావేశం జరిపితే తప్పేమీ లేదన్నారు. డిప్యూటీ సీఎం భట్టి రాష్ట్రంలో పరిపాలన విషయంలో సమావేశం జరిపారని అనుకుంటామని చెప్పారు. బీఆర్ఎస్ తీరుపై మహేశ్‌కుమార్ మండిపడ్డారు "గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవకతవకలపై విచారణ జరగాలి. ఫోన్ ట్యాపింగ్ కేసులో సంబంధం ఉన్న వారందరికీ నోటీసులు ఇవ్వాల్సిందే. ఈ కేసులో పరిపూర్ణమైన దర్యాప్తు జరగాలి. కాంగ్రెస్‌లోకి కవిత వస్తారనే ప్రస్తావన వచ్చినప్పుడు.. ఆమె తమ పార్టీలోకి అవసరం లేదని చెప్పాను. ఇప్పుడు కూడా అదే మాట చెపున్నా. హరీశ్‌రావు, కేటీఆర్ వారి హయాంలో కొంతమందికి లబ్ధి చేకూర్చేందుకే కాంట్రాక్టులు ఇచ్చారు. ఈ విషయాన్ని కవితే స్వయంగా తెలిపారు"అని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు.

# జోగినపల్లి సంతోష్ కు సిట్ నోటీసులు

## నేడు విచారణ




**హైదరాబాద్, మహా:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌కు సిట్ నోటీసులు జారీ చేసింది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు తమ ఎదుట హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లను సిట్ విచారించిన విషయం తెలిసిందే. సిట్ నోటీసులపై సంతోష్ స్పందించారు. చట్టాన్ని గౌరవిస్తానని.. మంగళవారం సిట్ ఎదుట హాజరై విచారణకు సహకరిస్తానని తెలిపారు.

# బాలిక ప్రాణం తీసిన చైనా మాంజా

## కూకట్ పల్లిలో దారుణం



**హైదరాబాద్, మహా :** కూకట్‌పల్లిలో దారుణం జరిగింది. ప్రమాదవశాత్తు చైనా మాంజా మెడకు చుట్టుకొని గాయాలు కావడంతో ఓ బాలిక మృతి చెందింది. తండ్రితో బైక్‌పై వెళుతున్న ఓ బాలికకు చైనా మాంజా మెడకు చుట్టుకొని తీవ్రగాయాలయ్యాయి. దీంతో బాలికకు తీవ్ర రక్తస్రావం అయ్యింది. దీంతో ఆ బాలిక తండ్రి హుటాహుటీన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఇటీవల జరిగిన బొటానికల్ గార్డెన్ వద్ద ఇద్దరు యువకులు బైక్‌పై వెళుతుండగా చైనా మాంజా తగిలి యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. అంతేకాకుండా ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు అనే వ్యక్తికి సైతం మంజా తగిలి గొంతు కోసుకుపోయి తీవ్ర రక్తస్రావమయ్యింది.

# మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు

## గద్దల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన – కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క



**మేడారం, మహా:** ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన "హాకా" నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ-న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క-సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు.

# నేడు గవర్నర్‌ను కలవనున్న కేటీఆర్ బృందం

## సింగరేణి టెండర్లలో కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ ఆరోపణ

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం కలవనుంది. సింగరేణి వ్యవహారంపై వారు గవర్నర్‌కు సమగ్ర వివరాలు అందజేయనున్నారు. సింగరేణిలో భారీ కుంభకోణం జరిగిందని, ఇందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఇతర మంత్రుల పాత్ర ఉందని ఆరోపిస్తూ వారు సాక్ష్యాధారాలతో కూడిన నివేదికను గవర్నర్‌కు సమర్పించనున్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ టెండర్ల ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువు సృజన్ రెడ్డికి లబ్ధి చేకూర్చేలా సింగరేణి టెండర్ల నిబంధనలను మార్చారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. సుమారు రూ.6 వేల కోట్ల విలువైన టెండర్లలో అవకతవకలు జరిగాయని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. సింగరేణి టెండర్ల ప్రక్రియపై సిట్టింగ్ జడ్జితో లేదా హైకోర్టు న్యాయమూర్తితో లేదా సీబీఐతో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది.

# జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మహా :** జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ నియోజకవర్గం నుంచి చదువుకున్న యువకుడిని నిలబెట్టి ప్రజలే గెలిపించారని పేర్కొన్నారు. రాజకీయాలు వ్యవస్థలో చాలా ముఖ్యమైనవని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జూబ్లీహిల్స్‌లో పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని, అలాంటి నాయకుడితో కలిసి అభివృద్ధి పనులు చేయించుకోవాలని ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. భవిష్యత్తులో నవీన్ యాదవ్ పెద్ద స్థాయి నాయకుడిగా ఎదుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అంటే చాలా అభివృద్ధి చెందిన ప్రాంతమని అనుకున్నప్పటికీ, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు.

# ప్రభాస్ 'స్పిరిట్'లో చిరంజీవి?

## 15 నిమిషాల పవర్ ఫుల్ రోల్



**మహా:** రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ 'స్పిరిట్ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. లేటెస్ట్ గా 'స్పిరిట్' సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో నటించనున్నారనే ప్రచారం సినీ వర్గాల్లో ఆసక్తిని రేపుతున్నాయి. బాలీవుడ్ నివేదికల ప్రకారం, ఈ సినిమాలో చిరంజీవి పాత్ర రెండో భాగంలో కీలకంగా ఉండేలా, సుమారు 15 నిమిషాల పవర్‌ఫుల్ సీక్వెన్స్ ఉంటుందని టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# భారత సైనిక శక్తి చాటేలా రిపబ్లిక్ పరేడ్



## ఈసారి హైలెట్స్ ఇవే,,,

**(ఢిల్లీ, మహా)**

భారత సైనిక శక్తి చాటేలా ఇప్పటి వరకు చూసిన రిపబ్లిక్ డే పరేడ్‌లకు భిన్నంగా, 77వ గణతంత్ర దినోత్సవ కవాతు ప్రత్యేకతను సంతరించుకొన్నది. తొలిసారి భారత సైన్యం ప్రవేశపెట్టిన ఫేజ్డ్ బ్యాటిల్ అరే ఫార్మాట్, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రదర్శించిన త్రివిధ దళాల సంయుక్త ఆపరేషన్ టేబ్లో ఆపరేషన్ సిందూర్, మొదటిసారిగా ప్రజల ముందుకు వచ్చిన హైపర్‌సోనిక్ గ్లైడ్ మిసైల్ నమూనాలు, ఆటోనమస్ రోబోటిక్ సిస్టమ్స్, స్వార్మ్ డ్రోన్లు ఇలా ఒకటేమిటి ఈ ఏడాది పరేడ్‌లో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. దేశ రక్షణలో భారత్ ఎంత వేగంగా ఆధునికీకరణ దిశగా ముందుకెళ్తుందో, ఆత్మనిర్భర్ భారత్ కల ఎలా నిజమవుతోందో పరేడ్ ఘనంగా చాటిచెప్పింది. సైనిక శక్తి, త్రివిధ దళాల ఐక్యత, సాంస్కృతిక వైభవం ఒకే వేదికపై కలిసిన ఈ వేడుక దేశ ప్రజల్లో నూతనోత్తాజాన్ని నింపింది. ఢిల్లీలోని కర్తవ్యపథ్ వేదికగా జరిగిన ఈ పరేడ్‌ను కోట్లాది మంది టీవీ, డిజిటల్ వేదికల ద్వారా వీక్షించారు.

**భైరవ్ కమాండోలు- రోబోటిక్ డాగ్స్**

ఫేజ్డ్ బ్యాటిల్ అరేలో భాగంగా భైరవ్ లైట్ కమాండో బటాలియన్ తొలిసారి పరేడ్‌లో పాల్గొంది. వీరితో పాటు స్పెషల్ ఫోర్సెస్ వాహనాలు, రోబోటిక్ డాగ్స్, అన్‌మ్యాన్డ్ గ్రౌండ్ వెహికల్స్ ప్రజలను ఆశ్చర్యపరిచాయి. నిగ్రహ, భైరవ్, భువిరక్ష, కృష్ణ వంటి ఆటోనమస్ సిస్టమ్స్ తొలిసారి ప్రజల ముందుకు రావడం ప్రత్యేకంగా నిలిచింది. యుద్ధ రంగంలో మానవ జోక్యం తగ్గించి, టెక్నాలజీ కీలక పాత్ర పోషించబోతోందన్న సంకేతాన్ని ఇవి స్పష్టంగా చూపించాయి.

**తొలిసారి డ్రోన్ శక్తి మహాప్రదర్శన**

స్వార్మ్ డ్రోన్లు, టెథర్డ్ డ్రోన్లు, హైబ్రిడ్ యూఏవీలు, లోయిటరింగ్ మునిషన్స్ డ్రోన్ శక్తిని ఈ స్థాయిలో ఒకేసారి ప్రజల ముందు ప్రదర్శించడం ఇదే తొలిసారి. హరోప్, మినీ హార్పీ, స్కై స్ట్రైకర్, పీస్‌కీపర్ వంటి లోయిటరింగ్ ఆయుధాలు యుద్ధ రంగంలో గేమ్ ఛేంజర్‌గా మారుతున్నాయన్న విషయాన్ని ఈ ప్రదర్శన తెలియజేసింది.

**ఆపరేషన్ సిందూర్**

ఈ ఏడాది పరేడ్‌లో మరో చారిత్రక ఘట్టం, ఆపరేషన్ సిందూర్: విక్టరీ త్రూ జాయింట్‌నెస్. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్త ఆపరేషన్‌ను రిపబ్లిక్ డే వేదికపై తొలిసారి ఆవిష్కరించారు. గగనతల దాడులు, నౌకాదళ విన్యాసాలు, భూసేన దాడులు ఒకే దృశ్యంలో చూపిస్తూ త్రిసేవల ఐక్యతను శకటం ఘనంగా ప్రతిబింబించింది. మహిళలతో కూడిన ఇండియన్ కోస్ట్ గార్డ్ బృందం పాల్గొనడం మరో ప్రత్యేకత.

# నేడు బ్యాంకుల సమ్మె

## స్తంభించనున్న సేవలు

## వారానికి 5 రోజుల పని కోసం ప్రభుత్వ బ్యాంకుల సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

ఆదివారం సెలవు, సోమవారం గణతంత్ర దినోత్సవం కావడంతో ఇప్పటికే రెండు రోజులు బ్యాంకులు మూతపడ్డాయి. ఇప్పుడు సమ్మె కారణంగా వరుసగా మూడో రోజు కూడా బ్రాంచ్ సేవలు అందుబాటులో ఉండవు. ఈ నెల 23న చీఫ్ లేబర్ కమిషనర్‌తో జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మెకే మొగ్గు చూపుతున్నట్లు బ్యాంకు సంఘాలు ప్రకటించాయి. ఈ సమ్మె ప్రభావంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , పంజాబ్ నేషనల్ బ్యాంక్ , బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి ప్రభుత్వ బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, చెక్కు క్లియరెన్స్ వంటి సేవలు స్తంభించనున్నాయి. అయితే, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ వంటి ప్రైవేట్ రంగ బ్యాంకులు యథావిధిగా పనిచేస్తాయి. వాటి ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొనడం లేదు. యూపీఐ, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలకు పెద్దగా ఇబ్బందులు ఉండకపోవచ్చని అంచనా. కానీ, కొన్ని ప్రాంతాల్లో ఏటీఎంలలో నగదు కొరత ఏర్పడే అవకాశం ఉంది.

# అమరావతిలో తొలిసారిగా రిపబ్లిక్ డే

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక విశ్వాసం దెబ్బతింది. ఇప్పుడు ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయి.. సంస్థలు తిరిగి బలపడుతున్నాయి. స్వర్ణాంధ్ర2047 కార్యాచరణ రూపొందించి ముందుకెళ్తున్నాం. 2047 నాటికి ప్రపంచంతో పోటీ పడే రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యం. కాలానుగుణంగా పాలన మారాలనేది ప్రభుత్వ సిద్ధాంతం. సాంకేతికత ద్వారా క్షణాల్లో పాలన ప్రజలకు చేరేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం. ప్రతి పౌరుడికి అవకాశాలు కల్పించి న్యాయం చేస్తాం. కలిసికట్టుగా ఆరోగ్య, ఆనంద, సౌభాగ్య ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం. ప్రతి గ్రామం, ప్రతి పట్టణం చైతన్యవంతంగా ఎదిగేలా చేద్దాం" అని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు.

# ఫుట్‌బాల్ మైదానంలో నరమేధం

(మొదటిపేజీ తరువాయి)

స్థానిక కమ్యూనిటీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో మ్యాచ్ ముగిసిన తర్వాత కొందరు సాయుధులు మైదానంలోకి దూసుకొచ్చి, అక్కడున్న క్రీడాభిమానులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ దాడిలో 10 మంది అక్కడికక్కడే మరణించగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గాయపడిన వారిలో ఒక మహిళ, ఒక బాలుడు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ హింసాత్మక ఘటనపై సలమాంకా మేయర్ సీజర్ ప్రియెటో తీవ్రంగా స్పందించారు. ఇది ఆర్గనైజ్డ్ క్రైమ్ ముఠాల పనేనని ఆయన ఆరోపించారు. "మా ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలి. నేర ముఠాలు అధికారులను లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# తెలంగాణలో నియోజకవర్గాల పెంపు ఖాయం

## లోక్ సభతో కలిపే అసెంబ్లీ ఎన్నికలు: బిజెపి ఎంపీ కె.లక్ష్మణ్

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో నియోజకవర్గాల పెంపు ఖాయమని, తెలంగాణలో కూడా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరిగే అవకాశం కనిపిస్తోందని బిజెపి జాతీయ నాయకులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనగణనకు ఎక్కువ సమయం పట్టదని, 6 నెలల్లో పూర్తవుతుందన్నారు. ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. మహిళా రిజర్వేషన్ లతో పాటు ఈ మొత్తం ప్రక్రియ ఎన్నికలలోపే పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. దీంతో తెలంగాణలో కూడా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరిగే అవకాశం కనిపిస్తోందన్నారు.

# బండ్ల గణేశ్‌కు నారా లోకేశ్ ఫోన్

## ఆరోగ్యస్థితిపై ఆరా



**విజయవాడ, మహా:** తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న సినీ నిర్మాత బండ్ల గణేశ్ కాలినొప్పితో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయనకు మంత్రి నారా లోకేశ్ ఫోన్ చేసి పరామర్శించారు. పాదయాత్రలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కాలినొప్పి నుంచి త్వరగా కోలుకుని, మొక్కు చెల్లించుకోవాలని ఆకాంక్షించారు. గతంలో టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులో అరెస్టైన సమయంలో తాను తిరుమల వేంకన్నకు మొక్కుకున్నానని బండ్ల గణేశ్ చెప్పిన విషయం తెలిసిందే. జైలు నుంచి చంద్రబాబు విడుదలై ఎన్నికల్లో గెలిచి మరోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. ఈ క్రమంలో బండ్ల గణేశ్ తన మొక్కును తీర్చుకునేందుకు తిరుమలకు పాదయాత్ర చేపట్టారు.

# రూ.400 కోట్లతో తిరుపతి రావాల్సిన కంటైనర్ దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)


వెలుగు చూస్తాయని ఆయన అన్నారు. కర్ణాటక సరిహద్దుల్లో దోపిడీ జరగగా, మహారాష్ట్రలోని నాసిక్‌లో కేసు నమోదైంది. కొన్ని రాష్ట్రాల్లో త్వరలో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికలకు ఈ డబ్బు కాంగ్రెస్ పార్టీ తరలిస్తోందని బీజేపీ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలను కాంగ్రెస్ కొట్టి పారేస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, గోవాలలో బీజేపీయే అధికారంలో ఉందని కర్ణాటక కాంగ్రెస్ మంత్రులు గుర్తు చేశారు. కాగా, కర్ణాటక సరిహద్దుల్లో కంటైనర్‌ను దొంగిలించగా, మహారాష్ట్ర పోలీసులు విచారణ జరుపుతున్నారని, దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించినట్లు జి. పరమేశ్వర చెప్పారు. నాసిక్ ప్రాంతంలో కొంతమంది అనుమానితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయని ఆయన అన్నారు. గోవాకర్ణాటక సరిహద్దుల్లోని చర్లకొండ మార్గంలో రూ. 400 కోట్లను తరలిస్తున్న కంటైనర్‌ను దోపిడీ దొంగలు దారి మళ్లించారు. ఆ వాహనం గుజరాత్ నుంచి మహారాష్ట్ర, గోవా మీదుగా కర్ణాటకలో ప్రవేశించి తిరుపతికి చేరాల్సి ఉంది. దీనిని ఎవరు దారి మళ్లించారనే అంశంపై మహారాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ జరుపుతోంది.


## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆదిలాబాద్ మహా :** 77వ గణ తంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఆవరణలో పెద్ద ఎత్తున హాజరైన పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగమన్నారు.దేశ పౌరులందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వాన్ని అందిస్తూ మన రాజ్యాంగం, భారత ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలిచిందన్నారు. అందరికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు,డీసీసీబీ మాజీ చైర్మన్లు అడ్డి భోజారెడ్డి, ముడుపు దామోదర్ రెడ్డి,కొండ గంగాధర్, గుడిపల్లి నగేష్, మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్, దర్శనాల లక్ష్మణ్, సందా నర్సింగ్ , రామ్ కుమార్, దొగ్గలి రాజేశ్వర్ , నాగర్కర్ శంకర్ , కొండు రవీందర్, సుజాత్ అలీ,మహబూబ్ అలీ, షకీల్,అతిఖ్ , దుర్గం శేఖర్, రావుల సోమన్న,అన్నపూర్ణ , షబానా , కావేటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కంది శ్రీనివాస రెడ్డి





**ఆదిలాబాద్ మహా :** పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను లబ్దిదారులకు అందించారు. జైనథ్ మండలం సాంగ్వి గ్రామానికి నిమ్మల పురుషోత్తం రెడ్డి కి 60 వేల చెక్కును తన క్యాంపు కార్యాలయంలో అందించారు. భోరజ్ మండలం గూడ గ్రామానికి చెందిన లక్ష్మి కి 12 వేల చెక్కును గూడ లోని ఆమె నివాసంలో అందించారు. సీయంఆర్ ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసామని ఆసుపత్రుల్లో డబ్బుల పెట్టి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చన్నారు. తన క్యాంపు కార్యాలయం ద్వారా ఇప్పటి వరకు 2 కోట్ల 38 లక్షల విలువ గల సీయంఆర్ ఎఫ్ చెక్కులు అందించినట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, సర్పంచులు రావుత్ అచ్చుత్, భాద రవీందర్, బాయర్ అరవింద్ ఉప సర్పంచ్ విష్ణు వర్ధన్ ,టెంపుల్ కమిటీ చైర్మన్ అడ్డి రుకేష్ రెడ్డి, మునిగేల విట్టల్, రాజా రెడ్డి, అల్లూరి భూమారెడ్డి,ముడుపు ప్రశాంత్ రెడ్డి, మామిడి మల్లరెడ్డి, నిమ్మల ప్రభాకర్,శంకర్, ప్రకాష్,నర్ర విట్టల్, బాస సంతోష్,బత్తుల వెంకటమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో జిల్లాను నిలుపుదాం..





**కలెక్టర్ చంద్రశేఖర్**

**నల్గొండ, మహా:** జిల్లాలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం మిన్నంటాయి. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రధాన వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా అభివృద్ధికి వివిధ శాఖల ద్వారా జరుగుతున్న కృషిని వివరిస్తూ.. సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్ ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు.వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి కవితలు, నృత్య రూపకాలు ఆహుతులను కట్టిపడేశాయి. జిల్లా ప్రగతిని కళ్లకు కట్టేలా మున్సిపాలిటీ, వైద్యారోగ్య, వ్యవసాయ, ఉద్యానవన, పోలీస్, గృహనిర్మాణ, ఐసీడీఎస్ తదితర శాఖలు రూపొందించిన శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విభిన్న శాఖల స్టాళ్లను కలెక్టర్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కలిసి ప్రారంభించి పరిశీలించారు.

### ప్రతిభకు పురస్కారం..

వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ఈ సందర్భంగా గుర్తించి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించిన వారికి ఈ పురస్కారాలు స్ఫూర్తినిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీ లు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హఫీజ్ ఖాన్ పాల్గొన్నారు. అలాగే రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ బొగ్గు ద్వారా చాలా పరిశ్రమలు ఆధారపడ్డాయి

**మందమర్రి జిఎం ఎన్ రాధాకృష్ణ వెల్లడి**



**మందమర్రి, మహా :** సింగరేణి సంస్థ బొగ్గు ద్వారా చాలా పరిశ్రమలు ఆధారపడ్డాయని మందమర్రి జిఎం ఎన్ రాధాకృష్ణ వెల్లడించారు. సోమవారం సింగరేణి పాఠశాల మైదానంలో సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తి చేసే బొగ్గు ద్వారా చాలా పరిశ్రమలు ఆధారపడి ఉన్నాయని అన్నారు. ఇతర దేశాల నుండి నాణ్యత గల బొగ్గు తక్కువ ధరకు భారతదేశానికి దిగుమతి అవుతుందని అన్నారు. ఈ క్రమంలో సింగరేణి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం కంటే అధికంగా బొగ్గు ఉత్పత్తి చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం సింగరేణి వ్యాప్తంగా 84 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. మందమర్రి ఏరియాలో సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా 110 మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు. బొగ్గు పరిశ్రమ చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధి పనులకు కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్, మందమర్రి, బెల్లంపల్లి కార్మికుల నివాస ప్రాంతాలలోని కాలువలు, రోడ్ల మరమ్మతులకు 10 కోట్ల రూపాయల నిధులతో పనులు చేపిస్తున్నామని చెప్పారు. సింగరేణి సంస్థలు విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి 8 పని గంటలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పదిమంది ఉత్తమ అధికారులు, ఉద్యోగులను జిఎం, యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ లు బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ ఫోటోలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగరవేసి సింగరేణి ఎస్ అండ్ పి సి సిబ్బంది, ఆర్.ఆర్.ఆర్.టి. సిబ్బంది సింగరేణి పాఠశాల, కార్మెల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సింగరేణి ఇతరులు నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలకు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. 2 జి.ఎం. జి.ఎల్ ప్రసాద్, సింగరేణి గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) మందమర్రి బ్రాంచి కార్యదర్శి ఎస్ సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షులు రమేష్, డీజీఎం పర్సనల్ అశోక్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, జి.ఎం ఆఫీస్ అధికారులు, సిబ్బంది, ఇతర వివిధ గనులు, డిపార్ట్మెంట్ అధికారులు, సంక్షేమ అధికారులు, కార్మికులు, యూనియన్ నాయకులు, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పాత ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని తీర్మాణం

**సమావేశమైన రాంపూర్ గ్రామ పంచాయతీ పాలక వర్గం**
**తీర్మాణ కాపీని కంది శ్రీనివాస రెడ్డికి అందించిన సర్పంచ్**



**ఆదిలాబాద్ మహా :** పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కావాలనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేరు మార్చిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి విమర్శించారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన భోరజ్ మండలం రాంపూర్ గ్రామపంచాయతీని సందర్శించారు. జీరామ్ జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొసాగించాలని రాంపూర్ సర్పంచ్ బత్తుల వెంటకమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామపంచాయతీ పాలక వర్గం తీర్మాణం చేసి తీర్మాణ కాపీని కంది శ్రీనివాస రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, సర్పంచులు రావుత్ అచ్చుత్, భాద రవీందర్, బాయర్ అరవింద్ ఉప సర్పంచ్ విష్ణు వర్ధన్ ,టెంపుల్ కమిటీ చైర్మన్ అడ్డి రుకేష్ రెడ్డి, మునిగేల విట్టల్, రాజా రెడ్డి, అల్లూరి భూమారెడ్డి,ముడుపు ప్రశాంత్ రెడ్డి, మామిడి మల్లరెడ్డి, నిమ్మల ప్రభాకర్,శంకర్, ప్రకాష్,నర్ర విట్టల్, బాస సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పులిగిల్లలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**జెండా ఆవిష్కరించిన సర్పంచ్ పల్లెర్ల అనూష**

**వలిగొండ, మహా:** వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో సోమవారం77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ వేముల అనూష మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రపంచంలోనే అన్ని దేశాలు అన్ని రాష్ట్రాలు గర్వపడేలా రాజ్యాంగాన్ని రచించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుని సేవలను కొనియాడారు కార్యక్రమము లో మాజీ సర్పంచ్ లు కొమ్మిడి లక్ష్మా రెడ్డి,జక్క వెంకట్ రెడ్డి,ఉపసర్పంచ్ వడ్డేమాని దేవేందర్,కళ్ళెం సుదర్శన్ రెడ్డి,వాకిటి రాంరెడ్డి, బుగ్గ వెంకటేశం,పాశం స్వామి, పైల్ల మల్లారెడ్డి, బుగ్గ మనోజ్, బుగ్గ మల్లేష్,వార్డు మెంబర్లు, వేముల నాగరాజు, వేముల పుష్ప,వేముల అనిత,పర్వతం సంతోష, పినింటి ఉమారాణి కంచి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల ఆశయాలను సాకారం చేద్దాం

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**




**నల్గొండ, మహా:** ఎందరో మహానుభావుల త్యాగఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేస్తూ, 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం దేశ గమనాన్ని మార్చిందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ముందుగా జిల్లా పరిషత్ కార్యాలయం, అనంతరం కలెక్టరేట్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (DCCB) ఆవరణల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశం రిపబ్లిక్ దేశంగా అవతరించిన నాటి నుండి రాజ్యాంగబద్ధంగా హక్కులు, విధులను అమలు చేసుకుంటున్నామని తెలిపారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని స్మరించుకుంటూ ప్రతి ఏటా గణతంత్ర వేడుకలను పండుగలా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. దేశాభివృద్ధిలో పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయని కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి పేదవాడికి చేరవేసే బాధ్యత అధికారులపై, ఉద్యోగులపై ఉందన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినప్పుడే స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు, మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుందని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో మోతిలాల్, డీసీసీబీ సీఈవో, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ తదితర అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, డి.సి.పి. ఎ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ తో కలిసి కులాంతర వివాహ పథకం కింద ఒక్కొక్క జంటకు 2 లక్షల 50 వేల రూపాయల చొప్పున 3 సంవత్సరాల పాటు ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన బాండ్లను 5 జంటలకు అందజేశారు. వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 9 మంది అర్హులైన రైతులకు రాయితీపై పవర్ క్నాప్సాక్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, పవర్ టిల్లర్లు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## అక్రిటిడేషన్ ఉంటేనే వాహనాలకు ప్రెస్ స్టిక్కర్

- **తనిఖీలు చేపడతామన్న డీపీఆర్ వో**
- **విధినిర్వహణ సమయంలో అక్రిడిటేషన్ కార్డ్ వెంట ఉంచుకోవాలని సూచన**



**ఆదిలాబాద్ మహా:** సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి అధికారికంగా అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలపై 'ప్రెస్' అని రాసుకోవాలని లేదా స్టిక్కర్లు వినియోగించాలని జిల్లా పౌరసంబంధాల అధికారి విష్ణువర్ధన్ స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ లేని వ్యక్తులు లేదా ఇతర సంస్థలకు చెందిన వారు వాహనాలపై ఇష్టారీతిన 'ప్రెస్' అని రాసుకోవడం మోటారు వాహన చట్టానికి విరుద్ధమని తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ అనధికారికంగా 'ప్రెస్' స్టిక్కర్లు వినియోగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో విధి నిర్వహణలో ఉన్న సమయంలో సంబంధిత జర్నలిస్టులు ప్రభుత్వం జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డును తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. వాహనాలపై అనధికారికంగా 'ప్రెస్' స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్న వారిని గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ప్రజలు, సంబంధిత వ్యక్తులు సహకరించాలని ఆయన కోరారు.

## గణతంత్ర వేడుకల్లో మంత్రి జూపల్లి

**కొల్లాపూర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ**

**నాగర్ కర్నూల్ జిల్లా మహా :** కొల్లాపూర్ జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాలకు మంత్రి జూపల్లి కృష్ణారావు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతల వంటి మహానుభావుల త్యాగాలు, విశేష కృషి ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని అన్నారు. వారు ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ, వారి అడుగుజాడల్లో నడిచినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అవుతుందని స్పష్టం చేశారు.






## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**వార్డు నుండి కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక.. కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి .. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యమని వెల్లడి**

**ఆదిలాబాద్ మహా :** మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దామని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో జరిగిన చేరికల కార్య క్రమానికి ఆయన హాజరయ్యారు. 1వ వార్డు జైజవాన్ నగర్ , మహాలక్ష్మి వాడ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. మున్సిపల్ ఎన్నికల ముంగిట పార్టీలోకి చేరికలు జరగడం మంచి పరిణామమన్నారు. ఇంత మంది చేరికతో పార్టీ కి వెయ్యి ఏనుగుల బలమిచ్చిందన్నారు. 40 వార్డుల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో ప్రతిపక్షాలకు తెలియచేయాలన్నారు.ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల్లో దాదాపు 60శాతానికి పైగా స్థానాలు గెలుచుకున్నామని అదే ఊపుతో రెట్టించిన ఉత్సాహంతో మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పని చేద్దామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, 500 లకు గ్యాస్ సిలిండర్ ,రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటివెన్నో అందిస్తుందన్నారు. మరొక శుభవార్త అంటూ ప్రతీ మహిళకు నెలకు 2500 రూపాయల పథకం త్వరలో రాబోతుందన్నారు. సీయం రేవంత్ రెడ్డి దీనిని త్వరలో ప్రారంభించబోతున్నారంటూ చెప్పారు.అందుకే ఎన్నో మంచి పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సంతోష్ రావు , డీసీసీబీ మాజీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కోలా నరసింలు, కొండా గంగాధర్, అశోక్ రెడ్డి , మల్లారెడ్డి, ప్రశాంత్ రెడ్డి ,భూమారెడ్డి, రకేష్ రెడ్డి ,షకీల్,కౌసర్,తదితరులు పాల్గొన్నారు. బిక్కి గంగన్న ఆధ్వర్యంలో 13వ వార్డు నుండి పెద్ద సంఖ్యలో మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్ , ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.

## వలిగొండలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**వలిగొండ, మహా :** వలిగొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం పోలీస్ స్టేషన్ తహసిల్దార్ కార్యాలయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వివిధ కుల సంఘాల జర్నలిస్టుల కార్యాలయాల దగ్గర 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంతో పాటు యావత్ ప్రపంచం గర్వించే విధంగా 1950 జనవరి 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు

ANN తెలుగు
మహా పత్రిక
మంగళవారం, హైదరాబాద్
27-01-2026
మేడారం ప్రత్యేకం




# భిన్నత్వంలో ఏకత్వం

## తలపాగాతో ప్రధాని మోదీ సందేశం

77వ గణతంత్ర వేడుకల్లో
రాజస్థానీ తరహా తలపాగాతో ప్రధాని
ఎరుపు రంగు టైడై వస్త్రంపై
బంగారు జరీ వర్క్ తో ప్రత్యేక ఆకర్షణ


**ఢిల్లీ, మహా:** భారతదేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న వేళ, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి తన ప్రత్యేకమైన తలపాగాతో అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశంలోని ఏదో ఒక ప్రాంత సంస్కృతిని ప్రతిబింబించేలా తలపాగా ధరించడం మోదీకి అలవాటు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈసారి రాజస్థానీ శైలిని పోలిన తలపాగాలో కనిపించారు. ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించిన ప్రధాని మోదీ, ఎరుపు రంగు టైడై వస్త్రంపై బంగారు జరీ వర్క్‌తో కూడిన తలపాగాను ధరించారు. సిల్క్ బ్రోకేడ్ వస్త్రంతో తయారు చేసిన ఈ తలపాగా రాజస్థానీ హస్త కళా నైపుణ్యాన్ని గుర్తుకు తెచ్చింది. దీనికి మ్యాచింగ్‌గా నీలం, తెలుపు రంగుల కుర్తాపైజామా, లేత నీలం రంగు జాకెట్‌ను ధరించారు. ప్రధాని మోదీ 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి గణతంత్ర దినోత్సవాల్లో విభిన్నమైన తలపాగాలు ధరించడం ఒక సంప్రదాయంగా మారింది. ఇవి కేవలం ఫ్యాషన్ కోసం కాకుండా, భారతదేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తారు. గతేడాది 76వ గణతంత్ర దినోత్సవం నాడు రాజస్థాన్, గుజరాత్‌లలో ప్రసిద్ధి చెందిన ఎరుపు, పసుపు రంగుల బాంధేజ్ తలపాగాను ధరించారు. గతంలో ఉత్తరాఖండ్ టోపీ, బహుళవర్ణ బాంధనీ ప్రింట్లు వంటివి ధరించి వివిధ రాష్ట్రాల సంస్కృతులకు గౌరవమిచ్చారు. జాతీయ యుద్ధ స్మారకం వద్ద నివాళులర్పించిన అనంతరం, ప్రధాని కర్తవ్య పథ్‌లో జరిగే పరేడ్‌ను వీక్షించడానికి చేరుకున్నారు. జాతీయ గీతం వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా "వందేమాతరం 150 ఏళ్లు" అనే థీమ్‌తో ఈ ఏడాది వేడుకలను నిర్వహిస్తున్నారు.

# మువ్వన్నెల రెపరెపలు







## తెలంగాణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




## ఆంధ్రప్రదేశ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు




# ఘనంగా 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందిస్తున్న జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జిల్లా మహా:** 77వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జరుపుకుంటున్న వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు,జిల్లా న్యాయమూర్తులకు,స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, పాత్రికేయులకు, విద్యార్థినీ విద్యార్థులకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు మనందరికి పండుగ రోజు అన్నారు. ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ సారధ్యంలో భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నాం. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన అమరవీరులకు,భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగవేత్తలకు ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను.డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించబడిన భారత రాజ్యాంగం వివిధ వర్గాలకు, ముఖ్యంగా సమాజంలోని అణగారిన మరియు



అణచివేతకు గురైన వర్గాలకు ప్రయోజనం చేకూర్చింది.రాజ్యాంగం గిరిజనుల మరియు షెడ్యూల్డ్ కులాల అభ్యున్నతికి, ప్రత్యేక రక్షణలు మరియు నిబంధనలను, విద్యా మరియు ఉపాధిలో రిజర్వేషన్లు, మహిళలకు ఓటు హక్కుతో సహా సమాన హక్కులు, మైనారిటీ హక్కుల రక్షణ వారి ప్రయోజనాలు, సామాజిక మరియు ఆర్థిక న్యాయంపై ప్రాధాన్యత,అలాగే రాష్ట్ర విధానం యొక్క ఆదేశిక సూత్రాలు, సమాజంలోని పేద మరియు బలహీన వర్గాల సంక్షేమాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం అవతరించి పదకొండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకొన్నాం. రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కొరకు అనేక సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయుచున్నది. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని మీకు తెలియ చేయుటకు సంతోషిస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ అందేలా,జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్న జిల్లా మంత్రి, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాన న్యాయమూర్తి కి, శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సూర్యాపేట కి, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లకు, స్వచ్ఛంద సంస్థలకు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి జిల్లా ప్రజలను చైతన్యపరుస్తున్న మీడియా ప్రతినిధులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ,మహా:** పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..ఆదివారం వేములవాడ పట్టణంలోని శత్రజ్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అంబేద్కర్ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు.. ఇప్పటికే నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ



గృహ ప్రవేశ సమయంలో నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు.



## హుజూర్ నగర్ గాంధీ హాస్పిటల్ లో ఉచిత ఆర్థోపెడిక్ ఆరోగ్య శిబిరం

**హుజూర్ నగర్ సీఐ చరమందరాజు**

**హుజూర్‌నగర్ మహా:** ఎముకలు, కీళ్ల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్య పరీక్షలు చేయించు కోవడం ద్వారా దీర్ఘకాలిక నొప్పులు, శస్త్రచికిత్స అవసరాన్ని గణనీయంగా తగ్గించవచ్చనని హుజూర్ నగర్ సీఐ చరమందరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీ హాస్పిటల్ లో ఎముకలు,కీళ్ల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా గాంధీ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ సికింద్రాబాద్ సంయుక్తంగా ఉచిత ఆర్థోపెడిక్ ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పలువురు పట్టణ ప్రజలకు మెడికవర్ హాస్పిటల్ వారి ఫ్యామిలీ కార్డులను ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ చరమందరాజు చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. కార్డు ద్వారా భవిష్యత్తులో వారికి మెడికవర్ హాస్పిటల్‌లో వివిధ వైద్య సేవలను సులభంగా పొందే అవకాశం కల్పించబడిందని హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఇలాంటి ఆర్థోపెడిక్ అవుట్‌రీచ్ కార్యక్రమాలను సంయుక్తంగా కొనసాగిస్తామని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మోహన్ బాబు,సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యుడు డా.సతీష్ కుమార్, గాంధీ హాస్పిటల్ మేనేజర్ వల్లపురాసు కృష్ణ, అబ్బిమళ్ల కోటి,హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది, పాల్గొన్నారు.



## సీపీవో ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేసిన వరంగల్ సీపీ

**హన్మకొండ మహా:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సీపీవో భవన ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయగీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ చిన్నారులకు, ఇతర పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వీట్లను అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కవిత, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావుతో పాటు ఏసీపీ లు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్**

**కరీంనగర్, మహా :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. బాలబాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ



సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఆఫీసులో, కరీంనగర్ క్లబ్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

- 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికే పూర్తైన సైడ్ డ్రైనేజీ నిర్మాణం
- 10 కోట్లతో మూలవాగులో,గుడి చెరువులో మురికి నీరు నిల్వ ఉండకుండా పైప్ లైన్ తో పత్యేక చర్యలు
- పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ మహా:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎన్నో దశాబ్దాలుగా ఉన్న ప్రధాన సమస్యకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. గత 50 ఏళ్లుగా భక్తులు ఎదురుచూస్తున్న ఆలయ రోడ్డు విస్తరణ పనులు ప్రస్తుతం ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ.47 కోట్ల నిధులు కేటాయించగా, పనులు వేగంగా పూర్తి దిశగా సాగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా ఆలయానికి వెళ్లే మెయిన్ రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం ఇప్పటికే దాదాపు పూర్తయింది. డ్రైనేజీ వ్యవస్థ పూర్తికావడంతో వర్షా కాలంలో నీటి నిల్వలు, మురికి సమస్యలు తగ్గే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. సీఎం గుడి చెరువులోని మూలవాగులో మురికి నీరు కలవకుండా ఉండేందుకు రూ.10 కోట్లతో పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పైపు లైన్ పూర్తయితే ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు చెరువు పవిత్రత కూడా కాపాడబడనుంది.



## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ను అందుకున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు

**హుజూర్ నగర్ మహా:** గ్రేస్ ది రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ 2026 మై ఇండియామై ప్రైడ్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమం హైదరాబాదులోని హైటెక్స్ లో నిర్వహించడం జరుగుతుంది.2026 మంది మహిళలు,200 మంది ఎక్స్ సర్వీస్ మేన్ మరియు 300 మంది డ్యాన్సర్స్ తో నిర్వహించారు.హుజూర్ నగర్ నియోజకవర్గం లో ఓజో ఫౌండేషన్ ద్వారా చేసినటువంటి సేవలు గుర్తించి మరియు గ్రామాల్లో విద్యార్థులకు,పేద ప్రజలకు సంబంధించిన పలు సేవా కార్యక్రమాలు చూసి హుజూర్ నగర్ నియోజకవర్గం నుండి ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘుకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పత్రాన్ని అందజేశారు.2026 మంది ఎన్ సి సి స్టూడెంట్స్ తో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ విజయ రాజేందర్ ప్రసాద్, హైకోర్టు జడ్జి, మల్ల రెడ్డి ఇన్స్టిట్యూన్స్ ప్రీతి రెడ్డి, సినిమా డైరెక్టర్ తేజ, ప్రముఖ కంపెనీల సీఈవోలు, పోలీస్ డిపార్ట్మెంట్, ప్రముఖులు పాల్గొన్నారు.



## డిసిసి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు**

**హన్మకొండ మహా;** హనుమకొండ లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ డిసిసి కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తో కలిసి కుడా చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతానికి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పీసీసీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేటర్లు, డివిజన్, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఎన్ఎస్యుఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**హన్మకొండ మహా;** 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం హనుమకొండ లో ఘనంగా జరిగాయి. హనుమకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లోని పరేడ్ గ్రౌండ్ లో హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించిన ప్రగతి నివేదికపై జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు పూలమాలలు అందజేసి శాలువాలతో జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు. అలాగే విధుల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను వివిధ శాఖల అధికారులు, ఉద్యోగుల తో పాటు సామాజిక సేవలు అందించిన పలువురికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. డి ఆర్ డి ఏ, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య, టెస్కో, హౌజింగ్, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లో స్టాల్స్ ను ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత వాటిని తిలకించారు.



ఆయా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వస్తువులను గురించి సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో..**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో త్రివర్ణ పతాకాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆవిష్కరించారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వైవి. గణేష్, జిల్లా అధికారులు, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్, మహా:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో దేశ భక్తి స్ఫూర్తి వెల్లివిరిసింది. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. సి.పి.ఓ కార్యాలయం: కమిషనరేట్ పరిపాలన కార్యాలయం వద్ద అడిషనల్ డిసిపి (అడ్మిన్) శ్రీ వెంకటరమణ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు.



శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీసు ఉన్నతాధికారులు, మినిస్టీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది మరియు ఇతర పోలీస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అందరూ ఒకరికొకరు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## దేశ నాయకుల వేషధారణలో చర్లపల్లి విద్యార్థులు

**మహా పరకాల:** నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న దేశ నాయకుల వేషధారణ ధరించి గ్రామంలోని వీధులలో ర్యాలీ నిర్వహించారు.చిన్నారుల వేషధారణ గ్రామంలోని ప్రజలందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ పాఠశాల ప్రాంగణంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం ,స్వీట్ పంపకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్, ఉప సర్పంచ్ మామిడాల శ్రీని



వాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి వార్డు మెంబర్లు, పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచరాజు కుమార్, పుల్లూరి రామకృష్ణ, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, విద్యా వాలంటరీ నిడిగొండ అక్షయ మరియు గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు విద్యావేత్తలు పాల్గొన్నారు.



## బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ

**వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**వరంగల్ మహా;** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయం ధర్మారంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారతమాత, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలం 1947 ఆగస్టు15న భారత దేశానికి విముక్తి కలిగితే, 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అదే తేదిని రిపబ్లిక్ డే గా జరుపుకుంటున్నాం అని తెలిపారు. అత్యంత ప్రాధ్యాన్యత ఉన్న ఈ రోజును దేశ ఐక్యతను, సమగ్రతను చాటే గణతంత్ర వేడుకను అందరు కలిసి కట్టుగా ఐక్యత బావంతో నిర్వహించుకోవాలని తెలిపారు. మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77వ సంవత్సరంలోకి అడుగుపెడు తున్నామని ప్రపంచ రాజ్యాంగాల్లో మనది అతి పెద్ద రాజ్యాంగం అని అలాగే అత్యుత్తమమైనది పేర్కొన్నారు. రాజ్యాంగ పీఠిక లోని ప్రతి పదాన్ని అర్థం చేసుకోవడం ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని మనది సార్వభౌమ, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య దేశం అని సామాజిక న్యాయంతో పాటు, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.



## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చల్లా ధర్మారెడ్డి..

**మహా పరకాల:** పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహత్తర గ్రంథమని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరకాల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాలను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ, ప్రముఖులు**

**వరంగల్ మహా;** వరంగల్ నగరంలోని పలు డివిజన్ల పరిధిలో సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. డెల్టా 30 సూపర్ స్కూల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ వేల్పుగొండ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి రిపబ్లిక్ డే గురించి ప్రసంగించారు. అనంతరం పిల్లలు, విద్యార్థుల నృత్యాలు, పాటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ**

వరంగల్ నగరం 23వ డివిజన్లోని లయన్ శివాజీ ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కంటెస్టెంట్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ పెద్ద పాల్గొని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగురవేశారు.

**పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

22వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎం విజయ్ భాస్కర్ రెడ్డి నేతృత్వంలో పోచమ్మ మైదాన్ లోని పెయింటర్ అసోసియేషన్, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని విజయ్ భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం స్థానికులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.

**దేశాయ్ పేట్ వర్ధక సంఘం ఆధ్వర్యంలో**

వరంగల్ నగరం 13 వ డివిజన్ లోని దేశాయ్ పేట్



వర్ధక సంఘం అధ్యక్షుడు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో దేశాయ్ పేట్ రోడ్డులో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అధ్యక్షుడు రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం సంఘం సభ్యులు స్థానిక ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

**పోలీస్ తోట బాబన్న ఆధ్వర్యంలో**

77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం వరంగల్ మెట్లబావి సమీపంలోని శ్రీ ధన మైసమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఆలయ అధ్యక్షులు తోట బాబాన్న ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కరాటే ప్రభాకర్ , పగడాల సతీష్, మెరుగు అశోక్, గడ్డం రవి, కందగట్ల భాస్కర్, లావణ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# నియోజకవర్గాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.294 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తో కలిసి సోమవారం రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణా శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో రూ.20 కోట్ల టీయూఎఫ్ఐడీసీ, ఇతర నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, పార్కుల అభివృద్ధి, రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.3.5 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియం, సబ్ జైల్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజా సంక్షేమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలకు ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని విస్మరించలేదని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం, అర్హులకు కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థుల కోసం హాస్టల్ డైట్ చార్జీలను 40 శాతం పెంచడంతో పాటు విద్యార్థినులకు కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచామని, విద్యా-వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని పేదల కోసం మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 20 వేల ఇండ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు వెచ్చించి, ప్రతి ఇంటికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేశామని, వర్ధన్నపేట నియోజకవర్గానికి కూడా లబ్ధి చేకూరిందని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియగా ఏప్రిల్‌లో రెండో విడతలో కూడా పార్టీలకతీతంగా ఇళ్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. రైతును రాజును చేస్తామన్న మాటకు కట్టుబడి మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తున్నామని, రైతు బంధును రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని, తొమ్మిది నెలల్లో 26 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి రూ.21 వేల కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందని గుర్తు చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తూనే, మున్సిపాలిటీని నందనవనంగా తీర్చిదిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు.



# వరంగల్ జిల్లాలో అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా;** 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ అంకిత్ కుమార్ లతో కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు



పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, లీడ్ బ్యాంక్, ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, చేనేత పారిశ్రామిక శాఖ,మహిళ స్వయం సహాయక సంఘాలు, తదితర శాఖల శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, డిసిపి అంకిత్ కుమార్ లు పరిశీలించారు.

**జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్సీ సన్మానం**

ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వినూత్న ఓటర్ అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గత ఆదివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అవార్డు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, జిల్లా అధికారులు,పోలీసు అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

- నాటి త్యాగమూర్తులను స్మరించుకున్న కలెక్టర్ నారాయణరెడ్డి
- కలెక్టరేట్లో కన్నుల పండుగగా జెండా పండుగ
- విద్యార్థుల నృత్యాలు పోలీసుల విన్యాసాలు
- అదరహో అనిపించిన పలు శాఖల శకటాలు






**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** సమీకృత జిల్లా కార్యాలయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య, హౌసింగ్, అగ్నిమాపక, సివిల్ సప్లయ్, శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన నిర్వహించడం జరిగినది. అనంతరం గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య, హౌసింగ్, అగ్నిమాపక, సివిల్ సప్లయ్, మత్స్య శాఖ, అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించిన స్టాల్స్ సందర్శించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా 1) డిపిఎస్ నాదర్గుల్ (చెక్ దే ఇండియా దేశభక్తినిత్యం) 2) ఎం జె పి పాలమాకుల (గళ్ళు గళ్ళు గళ్ళు జోడెడ్ల బండి జానపద నృత్యం) 3) భాష్యం మహేశ్వరం (జై జవాన్ జై కిసాన్, ఆర్మీ) 4) కేజీబీవీ ఆమనగల్ (బోనాల నృత్యం), 5) జడ్.పి.హెచ్.ఎస్ సాహెబ్ నగర్ (ఆపరేషన్ సింధూరపై నృత్యం) 6) జడ్పీహెచ్ఎస్ తుక్కుగూడ (బంజారా నృత్యం) చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎద నిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. దివ్యాంగులకు ల్యాప్ టాప్ లు, మొబైల్ ఫోన్లు, చెవి మిషన్లు, చేనేత రుణమాఫీ పథకం కింద 82,51,257/ రూపాయల చెక్కును, జ్యోతి జిల్లా మహిళా సమాఖ్యకు 797,21,00,000/రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కె,చంద్రారెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, శంషాబాద్ డి.సి.పి బి.రాజేశ్ ఐపిఎస్, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, మహా ;** రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్ లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్యాంపు కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో డివిజన్ అధ్యక్షులు ధనంజయ్, సోమ శ్రీనివాస్ గుప్త, సరికొండ వెంకటేష్, మదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే రంగారెడ్డి జెండా ఆవిష్కరణ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ప్రజా భవన్ కార్యాలయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజా భవన్ లో, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి మాట్లాడారు. నాడు దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. మహనీయుల త్యాగఫలమే మన ఈ స్వతంత్ర భారతదేశం అని గుర్తు చేశారు. వాళ్ల కృషి, త్యాగాల వల్ల ఈరోజు మనం స్వతంత్రంగా కలిసిమెలిసి ఉంటున్నామని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేసుకొని ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాళ్ళు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**షాద్ నగర్. మహా:** షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో, ఎంఆర్ఓ కార్యాలయంలో, ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చిందని, స్వతంత్ర భారతంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా బ్రతకాలని ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహనీయులు రాజ్యాంగాన్ని రచించి మన ముందుకు తెచ్చారని, ఫలితంగానే ఈరోజు ఈ పాలన వ్యవస్థ కొనసాగుతుందని వెల్లడించారు. భిన్నత్వంలో ఏకత్వం గా సాగే ఈ ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని హక్కులను అందించారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఉన్న రాజ్యాంగాలన్నింటిని క్రోడీకరించి సరళమైన, కట్టుదిట్టమైన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉండాలని, సామాజిక వాదంతో



ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం ప్రతి ఒక్కరు అనుభవించగలిగినప్పుడే సాధించిన స్వాతంత్రానికి సార్థకత చేకూరుతుందన్నారు. మన దేశంలో స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం అతి ముఖ్యమైన పండుగలని ఆయన అన్నారు. భారతమాతను, భారతదేశాన్ని గౌరవిస్తూ ప్రతి పౌరుడు ముందుకు సాగి దేశ గౌరవాన్ని నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్య, బిజెపి నేత శ్రీ వర్ధన్ రెడ్డి, జమ్రుద్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను పలుచోట్ల ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మహా :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డ్రాయింగ్, క్రీడా నృత్య గీతాల, పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి ఆటో స్టాండ కాటేదాన్ ఆటో స్టాండ్, దుర్గానగర్,నేతాజీ నగర్, బుద్వేల్ స్టేషన్, హేమావతి పేట, పలు ప్రాంతాలలో మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూదేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అయిన తెలిపారు. రాజ్యాంగం కల్పించిన



హక్కులను, బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తెరిగి మెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**మొయినాబాద్, మహా:** మొయినాబాద్ మండల కేంద్రంలో మాస్టర్మైండ్స్ స్కూల్ లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించిన మొయినాబాద్ ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ సందర్భంగా మొయినాబాద్ మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు కార్యదర్శులు రేష్వంత్, చరణ్ గౌడ్ మాట్లాడుతూ ఇంత పెద్ద దేశం మనకు ఉండటం, అందులోనూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉండటం, స్వయంగా రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చుకొని.. 76 ఏళ్లు పూర్తి చేసుకొని.. 77వ వసంతంలోకి అడుగు పెట్టటం ఎంతో గొప్ప విషయన్నారు. 1950 జనవరి 26వ తేదీన భారత దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. ప్రపంచంలోని అద్భుతమైన, ఆదర్శప్రాయమైన రాజ్యాంగాల్లో మనది ఒకటని వారన్నారు. ఈ సందర్భంగా.. డాక్టర్ బీఆర్



అంబేద్కర్ ను మనం తప్పక గుర్తు చేసుకోవాలన్నారు. అంబేద్కర్ తన జీవితం మొత్తం బడుగు, బలహీన వర్గాల కోసమే తపించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ సభ్యుడు మణి గౌడ్ , బన్నీ , ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల నాయకులు పవన్ గౌడ్ ,గురు చరణ్ ,ఫయాజ్ ,వినయ్ లోకేష్ , భాను, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

## పిసిసి సభ్యులు, అయిల్ల శ్రీనివాస్ గౌడ్

**ఆమనగల్లు, మహా:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో వర్ధంతి సందర్భంగా కడ్తాల బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి చెన్నకిషన్ రెడ్డి గారితో కలిసి పిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని ఆయన అన్నారు ఆకలితో అలమటిస్తున్న వారికి ఆకలి తీర్చడం ఎంతో పుణ్యకార్యము, అన్న ప్రసాద కార్యక్రమం వల్ల బస్టాండ్ ఆవరణలో ఉన్న వారికి గాని బాటసారులకు గాని నిరుపేదలకు గాని ఎంత దోహదపడుతుందని ఆయన అన్నారు.నియోజవర్గ స్థాయిలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారు చేపట్టే సేవా కార్యక్రమలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.లయన్స్ క్లబ్ వారు చేపట్టే సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. ప్రతి ఒక్క లయన్ క్లబ్ సభ్యులు ముందుకు వచ్చి సేవలు అందించడం నిదర్శనమని ఆయన అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలకు లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆదర్శనమన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో 400 మందికి అన్నదానం చేసినట్టు క్లబ్బు పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ జి చెన్నకేశవరెడ్డి క్లబ్బు అధ్యక్షులు కే గోవర్ధన్ రెడ్డి,కార్యదర్శి గంప శ్రీను సింగల్ చైర్మన్ గంప వెంకటేష్,లైన్స్ క్లబ్ సభ్యులు చేగురి వెంకటేష్ జహంగర్ అలీ, బిచ్య నాయక్,డిఎంఎల్ శంకర్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా పాల్గొన్నారు.




## ఫోటోషూట్ పేరుతో రామాలయ ప్రతిష్టను దిగజారిస్తున్నారు

**రాజేంద్రనగర్ మహా ;** ఫోటోషూట్ల పేరుతో చరిత్ర కలిగిన అతి పురాతన శంషాబాద్ మండలం నర్కుడా గ్రామంలోని అమ్మపల్లి దేవాలయం సీతారామచంద్రమూర్తి దేవాలయంలోని గుళ్ళు పైకెక్కి ఫోటోలు దిగుతూ గుడి ప్రతిష్టను దిగజారిస్తున్నారని స్థానికులు దేవాలయం ప్రాంగణంలో సోమవారం ఆందోళన చేశారు. భక్తితో రామాలయం గుడికి వస్తున్న భక్తులను అశ్లీల భంగిమలతో పోటోలు దిగుతూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని గ్రామ యువకులు ఈవో రామశర్మతో వాగ్వాదానికి దిగారు. కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో రాములవారిని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ మండిపడ్డారు. గుడికి రావాల్సిన వారు భక్తితో రావాలి. ఫోటోషూట్ ల కోసం ఒకరికి మూడు వేల రూపాయల చొప్పున చార్జ్ చేస్తున్నారు. డబ్బు కోసమే వారు చేసే ఎర్రి చేష్టలను భక్తులు చూసి తలదించుకుంటున్నారు. అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. వెంటనే ఫోటోషూట్ ను ఇకనుంచి నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈవో రామశర్మ ఫోటోషూట్



కోసం ఎవరైనా గుడిమెట్ల పై గుడి మెడలపై కోనేరులలో ఫోటోషూట్లు నిషేధమని గతంలోనే తెలిపాము బోర్డులను కూడా ఏర్పాటు చేశామన్నారు. గుడి కీర్తి ప్రతిష్టలకు భంగం వాటిల్లకుండ ఫోటోషూట్లు చేసుకోవాలి. అంతేతప్ప అనుమతి ఇచ్చాము కదా అని నిషేధించిన వాటి దగ్గరికి వెళ్లి ఫోటో షూట్ లు చేయరాదు. ఫోటోషూట్ వార్షికాదాయం 60 నుంచి 70 లక్షలు వస్తుందని తెలిపారు. ఫోటోషూట్లు కోసం వచ్చేవారు నిషేధించిన ప్రదేశాల్లో ఫోటోషూట్ చేయరాదు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆమనగల్లు, మహా:** అమనగల్లు,కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలంతో పాటు పలు గ్రామాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు, విద్యార్థులు, యువజన సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు,విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివని పలువురుకొనియాడారు.అంతకుముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

**ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు**

రిపబ్లిక్ డేను పురస్కరించుకొని పట్టణంలో వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జెండా వందనం సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై విద్యార్థులు వివిధ వేషధారణలతో విన్యాసాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను చేతబూని భక్తి గీతాలు ఆలపిస్తూ ప్రదర్శన నిర్వహించారు.



## గ్రంథాలయాలు.. విజ్ఞాన నిలయాలు

### న్యాలపట్ల నరేందర్ రెడ్డి

**ఆమనగల్లు, మహా :** గ్రంథాలయాలు.. విజ్ఞాన నిలయాలు అని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆకుతోటపల్లి సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో నూతన గ్రంధాలయాన్ని పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంతాల్లో లైబ్రెరీలు ఉండేవి కాదని, పట్టణ ప్రాంతాలకెళ్లి చదుకోవాల్సి వచ్చేదన్నారు.ప్రస్తుతం పల్లెల్లో సైతం గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు మంచి వేదికలుగా నిలుస్తున్నాయన్నారు. మొబైల్ ఫోన్‌లను పకన పెట్టి పుస్తక పఠనం చేస్తే మంచి జ్ఞానం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**రాజేంద్రనగర్, మహా :** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మువ్వన్నెల జాతీయ జెండాను సోమవారం ఆవిష్కరించారు. డివిజన్లోని పలు ప్రాంతాలలో ఆనంద్ నగర్ నేతాజీ నగర్ చౌరస్తా, భవన రుషి కాలనీ, మైలర్ దేవ్ పల్లి, శిశు మందిర్ స్కూల్లో, బాబుల్ రెడ్డి నగర్ లలో గణతంత్ర దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది మహానుభావులు స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారు. మన దేశానికి స్వాతంత్రం సాధించారు. ప్రతి ఒక్కరు ఆ మహానుభావుల ఆశయ సాధనకు వారి సిద్ధాంతాలకు అనుగుణంగా వారి అడుగుజాడల్లో వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్, బుచ్చి రెడ్డి, అడికే జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి, బబ్లూ, మధుసూదన్ రెడ్డి, బాబు, రమణ, రాజావర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, ప్రభుదాస్ మజార్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

### మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ

**ఆమనగల్లు, మహా:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని, గ్రామ స్థాయి కమిటీలే పార్టీకి పునాదులని మాజీ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిట్ట నారాయణ అన్నారు.సోమవారం ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీకి నిబద్ధతగా, నిరంతరం పనిచేసే కార్యకర్తలనే గ్రామ కమిటీల్లో నియమించాలని ఆయన సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు

**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ జోన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షులు మోహన్ రావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు మంచెర్ల శ్రీనివాస్, మల్లేష్ ముదిరాజ్, బొబ్బిలి కృష్ణ,కొన్నమొల్ల శ్రీనివాస్, జయసింహ, వెంకట్ రెడ్డి, రాజేందర్, హనుమంతు, వీరాచారి, దేవేందర్, నరేందర్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి కార్యాలయంలో జాతీయ పతాక ఎగరవేసిన షాద్ నగర్ జోన్ డిసిపి సిహెచ్ శిరీష

**షాద్ నగర్. మహా:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీలోని ఏసిపి కార్యాలయంలో జరిగిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి డీసీపీ సిహెచ్ శిరీష హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జాతీయ పథకాన్ని ఎగురవేశారు. అనంతరం డిసిపి శిరీష మాట్లాడుతూ.. డ్రగ్స్ నిర్మూలనపై ప్రజలలో మరింత అవగాహన కల్పిస్తామని పోలీస్ ఉద్యోగం ఎప్పుడు సవాలతో కూడుకున్నదని, శాంతిభద్రతల పర్యవేక్షణకు ఎటువంటి లోపం కలుగుతున్న ఎప్పుడు ముందుంటామని పేర్కొన్నారు. షాద్ నగర్ జోన్ డీసీపీగా తనని నియమించినందుకు చాలా




ఆనందంగా ఉందని, సీనియర్ అధికారుల సూచనల మేరకు నడుచుకోవాల్సిన విధివిధానాలను సిబ్బందికి తెలియజేశామని తెలిపారు. అనంతరం రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్, డిఐ వెంకటేశ్వర్లు, ఎస్బి ఎస్ఐ దేవకి, ఎస్సైలు ప్రణయ్, శ్రీకాంత్, ఏసైలు సిబ్బంది పాల్గొన్నారు.

# కంపెనీల డ్రైనేజీని బస్తీలలో కలుపుతున్న వైనం

## పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు

**రాజేంద్రనగర్ మహా ;** కాటేదాన్ ఇండస్ట్రియల్ ఏరియా లోని కంపెనీలలో నివసిస్తున్న కార్మికులు (వాషింగ్ ప్లాంట్లు ) శుద్ధి కర్మగారాల నుంచి వచ్చే వ్యర్థాలు,మురుగు నీటి పైపులైనలను బస్తీలోకి వెళ్లే డ్రైనేజీలో కలుపుతున్నారు. జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం చేరవేసిన పట్టించుకునే పరిస్థితి లేదని స్థానికులు వాపుతున్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్ లో హనుమాన్ హోటల్ చుట్టుపక్కల కంపెనీల శుద్ధి కర్మకారాల మురుగునీరు అందులో నివాసముంటున్న కార్మికుల డ్రైనేజీ పైపులైను సాయిబాబా నగర్ బస్తీ డ్రైనేజీ పైపులలో కలుపుతూన్నారు. పైనుంచి వస్తున్న డ్రైనేజీ నీరు, మురుగునీరు రావడంతో బస్తీలలో మోరీలు జామ్ అయి డ్రైనేజీ నీరు బయటికి వరదల పారుతూ రోడ్లపై వెళ్తున్నాయి. బస్తీలలో కలపడంతో డ్రైనేజీ పొంగిపొర్లుతూన్నాయి. జిహెచ్ఎంసి అధికారులు వెంటనే ఇండస్ట్రియల్ కి సంబంధించిన డ్రైనేజీ పైపులను వెంటనే నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# ఫాస్ట్ ట్యాగ్ యాన్యువల్ పాస్ రద్దు.. స్పందించిన ఎన్‌హెచ్ఏఐ

ఇటీవల సోషల్ మీడియాలో 2026 జనవరి 1 నుంచి 3 రో కార్లు (6 లేదా 7 సీట్లున్న కార్లు) కోసం ఫాస్ట్‌ట్యాగ్ యాన్యువల్ పాస్ రద్దు చేశారని వార్తలు విస్తృతంగా ప్రచారం అయ్యాయి. దీంతో చాలామంది వాహనదారుల్లో ఒకింత అయోమయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) అధికారికంగా స్పందించింది. ఫాస్ట్‌ట్యాగ్ యాన్యువల్ పాస్ రద్దుకు సంబంధించి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. అదంతా తప్పుడు సమాచారం అని ఎన్‌హెచ్ఏఐ వెల్లడించింది. యాక్టివ్ ఫాస్ట్‌ట్యాగ్ ఉన్న అన్ని వాణిజ్యేతర కార్లు / జీపులు / వ్యాన్లు యాన్యువల్ పాస్‌కు అర్హత కలిగి ఉన్నాయని స్పష్టం చేసింది.

### ఫాస్ట్ ట్యాగ్ యాన్యువల్ పాస్

భారతదేశంలో జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు టోల్ చెల్లింపులను సులభతరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్యాగ్ విధానం తీసుకొచ్చింది. దీనిని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు ఫాస్ట్‌ట్యాగ్ యాన్యువల్ పాస్‌ను పరిచయం చేసింది. ఈ పాస్ తరచుగా హైవేలపై ప్రయాణించే వ్యక్తిగత వాహనదారులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఫాస్ట్‌ట్యాగ్ యాన్యువల్ పాస్ కోసం ఒకేసారి రూ. 3000 చెల్లించాల్సి ఉంటుంది. దీనిద్వారా వాహనదారుడు గరిష్ఠంగా 200 టోల్ క్రాసింగ్స్ చేయవచ్చు. ఈ పాస్ దేశవ్యాప్తంగా ఉన్న NHAI టోల్ ప్లాజాల్లో చెల్లుబాటు అవుతుంది. రాజ్‌మార్గయాత్ర యాప్ ద్వారా యాన్యువల్ పాస్ యాక్టివేట్ చేసుకోవచ్చు. యాక్టివేషన్ తేదీ నుంచి ఇది ఒక సంవత్సరం పాటు చెల్లుతుంది.





## యాక్సిస్ కొత్త మ్యూచువల్ ఫండ్

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్.. యాక్సిస్ బీఎస్ఈ సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించింది. ఫిబ్రవరి 6 వరకు ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ/కొత్త పథకం) పెట్టుబడులకు అందుబాటులో ఉంటుంది. కార్తీక్ కుమార్ ఫండ్ నిర్వహణ బాధ్యతలు చూడనున్నారు. ఈ పథకంలో కనీసం రూ.100 నుంచి ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. బీఎస్ఈ 500 సూచీలోని 21 రంగాల కంపెనీల్లో పెట్టుబడులకు ఈ పథకం అవకాశం కల్పిస్తుంది. ప్రతీ రంగం నుంచి టాప్ 3 కంపెనీలను ఎంపిక చేసి పెట్టుబడులు పెడుతుంది. దీంతో ఆయా రంగాల్లోని అగ్రగామి కంపెనీల్లో ఎక్స్‌పోజర్ లభిస్తుంది.

**శామ్కో మిడ్‌క్యాప్ ఫండ్**


శామ్కో అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్.. శామ్కో మిడ్‌క్యాప్ ఫండ్‌ను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. బలమైన ఆదాయం, లాభాలు, ధరల తీరు ఆధారంగా భవిష్యత్తులో బలంగా ఎదిగే మధ్యస్థాయి కంపెనీలను గుర్తించి ఈ పథకం పెట్టుబడులు పెడుతుంది. ఇందుకుగాను 'కేర్' విధానాన్ని అనుసరిస్తుంది. మార్కెట్ విలువ పరంగా 101 నుంచి 250వ స్థానం వరకు ఉన్న కంపెనీలు మిడ్‌క్యాప్ కిందకు వస్తాయి. ఈ న్యూ ఫండ్ ఆఫర్ ఫిబ్రవరి 4 వరకు పెట్టుబడులకు అందుబాటులో ఉంటుంది.



## ఐసీఐసీఐ ప్రు నుంచి ఐసిఫ్ పథకాలు

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ సంస్థ స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (సిఫ్) విభాగంలో రెండు కొత్త ఫండ్స్‌ని ప్రవేశపెట్టింది. ఐసిఫ్ ఈక్విటీ ఎక్స్‌టాప్ 100 లాంగ్‌షార్ట్ ఫండ్, ఐసిఫ్ హైబ్రిడ్ లాంగ్‌షార్ట్ ఫండ్ వీటిలో ఉన్నాయి. ఈ రెండు న్యూ ఫండ్ ఆఫర్లు జనవరి 30 వరకు అందుబాటులో ఉంటాయి. మొదటిది ఎక్స్‌టాప్ 100 స్టాక్స్, వాటి సంబంధిత సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. లాంగ్-షార్ట్ పొజిషనింగ్, డెరివేటివ్ వ్యూహాలతో మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లోని వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకుంటుంది. ఇక రెండోది ఈక్విటీ, డెట్ సెక్యూరిటీల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈక్విటీ పొజిషన్లలో లాంగ్‌షార్ట్ పొజిషన్లు, ఫిక్స్‌డ్ ఇన్‌కం సాధనాలు, డెరివేటివ్ వ్యూహాలతో మార్కెట్ దిశతో సంబంధం లేకుండా మెరుగైన రాబడులు అందించేందుకు ప్రయత్నిస్తుంది. మ్యూచువల్ ఫండ్స్, పీఎంఎస్/ఏఐఎఫ్ సాధనాల మధ్య అంతరాలను భర్తీ చేసే దిశగా సెబీ ఈ సిఫ్ సెగ్మెంట్‌ని ప్రవేశపెట్టింది. దీనికి కనీస పెట్టుబడి రూ. 10 లక్షలుగా ఉంటుంది. వివిధ మార్కెట్ పరిస్థితులవ్యాప్తంగా మెరుగైన పనితీరు కనపర్చే వైవిధ్యమైన పెట్టుబడి వ్యూహాలను ఇన్వెస్టర్లకు అందించే లక్ష్యంతో వీటిని ప్రవేశపెడుతున్నట్లు ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ ఈడీ శంకరన్ నరేన్ తెలిపారు.

## భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందం ఖరారు




భారత్‌ఈయూ వాణిజ్య ఒప్పందం ఖరారైంది. భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA)పై సాగిన చర్చలు విజయవంతంగా ముగిశాయని వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ సోమవారం వెల్లడించారు. ఈ ఒప్పందాన్ని జనవరి 27న అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఇది "సమతుల్యమైనదీ, ముందుచూపుతో కూడినదీ" అని పేర్కొన్న ఆయన, ఈయూతో భారతదేశ ఆర్థిక ఏకీకరణను మరింత బలోపేతం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ ఒప్పందం వచ్చే ఏడాది ఏదో ఒక సమయంలో అమల్లోకి వచ్చే అవకాశముందని అగర్వాల్ తెలిపారు. ఒప్పంద పాఠ్యానికి సంబంధించిన చట్టపరమైన పరిశీలన (లీగల్ స్క్రబ్బింగ్)కు సుమారు 5-6 నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత అధికారికంగా సంతకాలు జరుగుతాయని చెప్పారు. "చర్చలు పూర్తయ్యాయి. ఒప్పందం ఖరారైంది. ఇది రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్యం, పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది" అని ఆయన అన్నారు. కాగా, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ సోమవారం జరిగిన భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## జియో మంత్లీ రీచార్జ్.. ఆల్ ఇన్ వన్ ప్లాన్!

మీరు జియో సిమ్ వాడుతున్నారా? ఎక్కువ ప్రయోజనాలున్న మంచి నెలవారీ రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నారా? అయితే మీ కోసమే ఈ సమాచారం. రిలయన్స్ జియో ఇటీవల 'హ్యాపీ న్యూ ఇయర్ ప్లాన్' పేరుతో రూ.500 ప్రత్యేకమైన ప్రీపెయిడ్ ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌తో డేటా, అపరిమిత కాలింగ్, అలాగే ఉచిత యూట్యూబ్ ప్రీమియం సహా అనేక ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు లభిస్తాయి. ఈ ప్లాన్ వివరాలను ఇప్పుడు చూద్దాం. ఈ జియో రీఛార్జ్ ప్లాన్ ధర రూ .500. వ్యాలిడిటీ 28 రోజులు ఉంటుంది. ఈ ప్లాన్ మొత్తం 56 జీబీ డేటాను అందిస్తుంది. అంటే వినియోగదారులు



రోజుకు 2 జీబీ హైస్పీడ్ డేటాను పొందుతారు. అదనంగా, ఈ ప్లాన్ లో అదనపు ఛార్జీ లేకుండా ఏ నెట్ వర్క్ కైనా అపరిమిత వాయిస్ కాలింగ్ ఉంటుంది. ప్రతిరోజూ 100 SMSలు పంపుకోవచ్చు.ఈ ప్లాన్ లో అనేక ఓటీటీ యాప్స్ కు ఉచిత సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది. యూట్యూబ్ ప్రీమియం, ప్రైమ్ వీడియో మొబైల్ ఎడిషన్, జియో హాట్ స్టార్ (టీవీ/మొబైల్), సోనీ లివ్, జీ5, లయన్స్ గేట్ ప్లే, డిస్కవరీ+, సన్ నెక్ట్స్, కంచా లంకా, ప్లానెట్ మరాఠీ, చౌపాల్, హోయిచోయ్, ఫ్యాన్ కోడ్, జియో టీవీ, జియో ఏఐ క్లౌడ్.. ఈ సబ్‌స్క్రిప్షన్‌లన్నీ ఈ ప్లాన్‌తో ఉచితంగా లభిస్తాయి. ఈ ఓటీటీలు మాత్రమే కాకుండా ఈ ప్లాన్ తో కొన్ని అదనపు ప్రయోజనాలను కూడా జియో అందిస్తోంది. జియో హోమ్ 2 నెలల ఉచిత ట్రయల్, జియో ఏఐ క్లౌడ్‌లో 50 జీబీ స్టోరేజ్ కూడా కొత్త కనెక్షన్లతో అందుబాటులో ఉన్నాయి. అదనంగా, ఈ ప్లాన్‌లో 18 నెలల ఉచిత గూగుల్ జెమిని ప్రో ప్లాన్ కూడా ఉంది.




# దేశం-విదేశం | NATIONAL-INTERNATIONAL



## ఎడారి దేశంలో వడగళ్ల వాన..

ఎడారి దేశమైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE) లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. సోమవారం తెల్లవారుజామున ఉత్తర ప్రాంతాల్లోని రాస్ అల్ ఖైమా, అల్ రామ్స్ పరిసరాల్లో భారీగా వడగళ్ల వాన కురిసింది. అనేకచోట్ల రోడ్లన్నీ మంచు ముక్కలతో నిండిపోయాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ఉపరితల అల్పపీడన ప్రభావం వల్ల ఈ వడగళ్ల వర్షం కురిసినట్లు నేషనల్ సెంటర్ ఆఫ్ మెటియోరాలజీ (NCM) ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ వాతావరణ మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి. జెబల్ జైస్ వంటి పర్వత ప్రాంతాల్లో అత్యల్పంగా 4.7C ఉష్ణోగ్రత నమోదైంది. మంగళవారం కూడా యూఏఈలోని ఉత్తర, తూర్పు ప్రాంతాలలో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పొగమంచు కూడా ఎక్కువగా ఉండే ఛాన్స్ ఉందని అక్కడి వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో రోడ్లపై ప్రయాణించే వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. కాగా గత నెలలో కూడా యూఏఈలో కుండపోత వర్షాలు కురిశాయి. భారీ వర్షాల వల్ల.. అబుదాబీ, దుబాయ్‌తో పాటు నగరాల్లో జనజీవనం స్తంభించింది. కానీ ఇప్పుడు ఈ వడగళ్ల వానను అక్కడి ప్రజలు ఎంజాయ్ చేస్తున్నారు.



## భారత్‌కు డొనాల్డ్ ట్రంప్ సందేశం

**న్యూఢిల్లీ:** భారతదేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సందేశాన్ని పంపారు. భారతదేశంలోని ప్రభుత్వానికి, ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే సమయంలో భారత్‌అమెరికాలది హిస్టారిక్ బాండ్ అంటూ కోడ్ చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి ఉన్న 'బ్లాక్ అండ్ వైట్' ఫోటోను షేర్ చేశారు ట్రంప్. తమది ఎన్నో దశాబ్దాల సంబంధం అని అర్థం వచ్చేలా ఉంది ట్రంప్ షేర్ చేసిన ఫోటో. భారత ప్రభుత్వానికి, భారత ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలను అమెరికా ప్రజల తరపున తెలియజేస్తున్నాను అని ట్రంప్ శుభాకాంక్షలు తెలిపారు. దీనికి సంబంధించి యూఎస్ ఎంబసీ తన అధికారిక అకౌంట్‌లో పోస్ట్ చేసింది. ఈరోజు అంతకముందే భారత్‌కు అమెరికా శుభాకాంక్షలు తెలియజేసింది. భారత్‌తో తమది చారిత్రాత్మక బంధం అంటూ అమెరికా శుభాకాంక్షలు తెలియజేసింది. ఆపై అధ్యక్షుడు ట్రంప్ కూడా అదే సందేశాన్ని ఇచ్చారు.



## జిన్‌పింగ్ సంచలన నిర్ణయం

### ఉప సైన్యాధ్యక్షుడు జాంగ్‌పై వేటు




చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన సన్నిహితుడు, ఆ దేశ సైన్యంలో రెండో అత్యున్నత స్థాయి అధికారి అయిన జనరల్ జాంగ్ యూషియాపై వేటు వేశారు. 75 ఏళ్ల జాంగ్ యూషియా చైనా అయుధ బలగాలను నియంత్రించే 'సెంట్రల్ మిలిటరీ కమిషన్' (CMC) కి వైస్ ఛైర్మన్‌గా ఉన్నాడు. జాంగ్ అవినీతి, క్రమశిక్షణ ఉల్లంఘన పాల్పడ్డారని ఆరోపిస్తూ జిన్‌పింగ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయను పదవి నుంచి తొలగించి, విచారణకు ఆదేశించారు. ఆయనతో పాటు సీఎంసీ జాయింట్ స్టాఫ్ డిపార్ట్‌మెంట్ చీఫ్ జనరల్ లియు జెన్లీపై కూడా మొదలైనట్లు చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. జాంగ్ యూషియా ప్రస్తుతం తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు.

**అణు రహస్యాల లీక్..?**

చైనా అణ్వాయుధ కార్యక్రమానికి సంబంధించిన సాంకేతిక డేటాను (Nuclear Data) జాంగ్ అమెరికాకు లీక్ చేశారని వాల్ స్ట్రీట్ జర్నల్ తమ కథనంలో పేర్కొంది. రక్షణ మంత్రిగా ఒక అధికారిని నియమించేందుకు భారీగా లంచం తీసుకున్నారన్న ఆరోపణ కూడా జాంగ్‌పై ఉంది. అంతేకాకుండా జిన్‌పింగ్‌ను పదవి నుంచి దించేందుకు కూడా జాంగ్ యూషియా కుట్ర పన్నారని పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. ఈ కారాణాలతో అతడిని పదవి నుంచి తప్పించినట్లు తెలుస్తోంది. అయితే 2027 నాటికి తైవాన్‌ను ఆక్రమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న జిన్‌పింగ్‌కు ఇప్పుడు ఇద్దరు సీనియర్ జనరల్‌స్‌ను కోల్పోవడం గట్టి ఎదురుదెబ్బ అనే చెప్పాలి. కాగా సెంట్రల్ మిలిటరీ కమిషన్ చైర్మెన్‌గా జిన్‌పింగ్ ఉన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీ (సీపీసీ) ప్రధాన కార్యదర్శే ఈ సీఎంసీ చైర్మెన్. జిన్‌పింగ్ కన్నా ఒక ర్యాంకు తక్కువగా సీఎంసీ ఉపాధ్యక్షుడి హోదాలో జాంగ్ ఉన్నారు. ఇప్పుడు అంతటి పవర్‌ఫుల్ హోదాలో ఉన్న జాంగ్‌పై వేటు వేయడం అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## ఇరాన్ అగ్రనేత కుమార్తెకు షాకిచ్చిన అమెరికా



అమెరికా, ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తలు తారాస్థాయికి చేరుకున్నాయి. రేపో మాపో యుద్ధం తప్పదు అన్నట్లు ప్రస్తుత పరిస్థితులున్నాయి. ఇప్పటికే అమెరికాకు చెందిన అతి పెద్ద యూఎస్ఎస్ అబ్రహం లింకన్ నౌక ఇరాన్ సమీపంగా వెళ్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అప్రమత్తమైన ఇరాన్ మిలిటరీ అధికారులు.. ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ టెహ్రాన్‌లోని ఓ బంకర్‌కు తరలించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అమెరికాలోని ఎమోరీ యూనివర్సిటీ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ అగ్రనేత అలీ లారిజానీ కుమార్తె డాక్టర్ ఫాతిమా అర్దేషిర్‌ను విధుల్లో నుంచి తొలగిస్తున్నట్లు ఎమోరీ యూనివర్సిటీ ప్రకటించింది. ఈ యూనివర్సిటీలోని మెడికల్ స్కూల్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఫాతిమా పనిచేస్తోంది. అయితే ఆమె తండ్రి సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీకి సీనియర్ సలహాదారుడిగా ఉన్నారు. కాగా ఇరాన్‌లో జరుగుతున్న ప్రజా నిసనలపై భద్రతా దళాలు కఠినంగా వ్యవహరించడంలో అలీ లారిజానీ కీలక పాత్ర పోషించారని అమెరికా ట్రెజరీ విభాగం అతడిపై ఆంక్షలు విధించింది. ఈ క్రమంలోనే ఫాతిమా అర్దేషిర్‌పై ఎమోరీ యూనివర్సిటీ వేటు వేసింది.

## ప్రతిపక్ష నేతకిచ్చే గౌరవం ఇదేనా?: కాంగ్రెస్



భారత 77వ గణతంత్ర వేడుకలు ఈ రోజు ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఘనంగా జరిగింది. అయితే ఈ సందర్భంగా ఓ వివాదం చెలరేగింది. లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీకి మూడో వరుసలో సీటు కేటాయించడంపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. లోక్‌సభ ప్రతిపక్ష నేతను గౌరవించే విధానం ఇదేనా అంటూ బీజేపీని ప్రశ్నించింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రణదీప్ సింగ్ సుర్జేవాలా ఈ అంశంపై బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు" లోక్‌సభ ప్రతిపక్ష నేతను గౌరవించే విధానం ఇదేనా? ఇది సంప్రదాయాలు, మర్యాద, ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఉందా? ఇది ప్రభుత్వం యొక్క ఆత్మన్యూనత భావానికి నిదర్శనమనం అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాగూర్ స్పందిస్తూ బీజేపీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అవమానించాలనే ఉద్దేశంతోనే ఈ విధమైన చర్యలకు పాల్పడిందన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా అద్వానీ బీజేపీ నేత అయినప్పటికీ ఆయనకు ఎంతో గౌరవం ఇచ్చేదన్నారు. 2014లో అద్వానీ లోక్‌సభ ప్రతిపక్ష నేత కాదని అయినప్పటికీ కాంగ్రెస్ ఎంతో గౌరవంతో ఆయనకు ముందు వరసలో కూర్చొబెట్టి గౌరవం ఇచ్చిందన్నారు. ప్రస్తుతం మోదీ, అమిత్‌షాలు ఉద్దేశపూర్వకంగానే రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను అవమానిస్తున్నారని మాణిక్యం ఠాగూర్ అన్నారు. అయితే దీనిపై కాంగ్రెస్‌కు బీజేపీ కౌంటరిచ్చింది. ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ మూడో వరుసలో కూర్చోవడంపై ఆందోళన చెందడం లేదు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన బ్రహ్మోస్ క్షిపణుల ప్రదర్శన జరుగుతున్నప్పుడు ఆయన తన మొబైల్ చూస్తూ బిజీగా ఉన్నాడు. అని ఆయన అన్నారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఇంకా అధికారికంగా స్పందించలేదు.

### తెలంగాణ - ఛత్తీస్ ఘడ్ సరిహద్దుల్లోని

## కర్రెగుట్టల్లో ఐఈడీలు అమర్చిన మావోయిస్టులు

**రాయ్ పూర్, మహా :** ఛత్తీస్‌గఢ్‌తెలంగాణ సరిహద్దుల్లో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ సందర్భంగా మావోయిస్టులు అమర్చిన ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ పరికరాలు (ఐఈడీలు) పేలి 11 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారని ఒక అధికారి తెలిపారు. తెలంగాణ సరిహద్దులోని ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట హిల్స్ ప్రాంతంలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ కోసం భద్రతా సిబ్బంది సెర్చింగ్ చేస్తుండగా పేలుళ్లు సంభవించాయి. బీజాపూర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. రాష్ట్ర పోలీసులలోని రెండు విభాగాలైన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్ జీ), బస్తర్ ఫైటర్స్, మరియు కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా సీఆర్పీఎఫ్ ఎలైట్ యూనిట్)కు చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని అధికారులు చెప్పారు. ఆపరేషన్ సమయంలో ఆరు పేలుళ్లు జరిగాయి. ఇందులో కనీసం 11 మంది సిబ్బంది గాయపడ్డారని, వారిలో 10 మంది డీఆర్‌జీకి చెందినవారు, ఒకరు కోబ్రాకి చెందినవారని అధికారులు వెల్లడించారు. గాయపడిన కోబ్రా సిబ్బంది రుద్రేష్ సింగ్ 210వ బెటాలియన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్. సింగ్‌తోపాటు ఇద్దరు డీఆర్‌జీ సిబ్బంది కాళ్లకు గాయాలయ్యాయి. మరో ముగ్గురి కళ్ళకు గాయాలయ్యాయని, గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా రాయ్‌పూర్‌లోని ఆసుపత్రికి తరలించామని అధికారులు వెల్లడించారు. రాయ్‌పూర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో గాయపడిన సిబ్బందికి చికిత్స అందించారు. శస్త్రచికిత్స జరిగిందని వైద్యులు తెలిపారు. గాయపడిన భద్రతా సిబ్బందికి ప్రాణాపాయం తప్పినట్టుగా అధికారులు తెలిపారు. గత ఏడాది నవంబర్‌లో భద్రతా దళాలు కర్రెగుట్టలోని ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తడ్పాల గ్రామంలో ఒక శిబిరాన్ని ఏర్పాటు చేశాయి.

# క్రేజీ మూవీలో ఛాన్స్ కొట్టేసింది?



ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారు పెద్దలు. కానీ రచ్చ గెలిచి, తర్వాత ఇంటిని కూడా గెలిచి భళా అని పించుకున్న తెలుగు సోయగం శ్రీలీల. తొలుత కన్నడంలో గెలిచి, తర్వాత తెలుగులో నిలిచి.. ఇప్పుడు హిందీ, తమిళం అన్నింటినీ కవర్ చేస్తూ.. జాతీయ స్థాయిలో గుర్తింపుకై ప్రయత్నాలు చేస్తున్నది ఈ అందాలభామ. తాజాగా ఈ తెలుగమ్మాయి డైరీలో ఓ ప్రతిష్టాత్మక చిత్రం వచ్చి చేరిందని వినికిడి. కోలీవుడ్ సన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో ఓ సైన్స్‌ఫిక్షన్ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలోని ఇద్దరు కథానాయికల్లో ఒకరిగా శ్రీలీల ఎంపికైందని కోలీవుడ్ న్యూస్. ఇటీవలే శ్రీలీలకు ప్రదీప్ కథ వినిపించాడని, పాత్ర నచ్చడంతో శ్రీలీల పచ్చజెండా ఊపేసిందని తెలిసింది. రీసెంట్‌గా 'పరాశక్తి'తో తమిళ ప్రేక్షకుల్ని పలకరించిన శ్రీలీలకు అక్కడ నిరాశే ఎదురైంది. ఈ సారి పరాజయం ఎరుగని ప్రదీప్ రంగనాథన్‌తో రాబోతున్నది శ్రీలీల. ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

# ఐటం పాటల ట్రెండ్‌కు బ్రేక్..

ఒకప్పుడు సినిమాల్లో ఐటం పాట అంటే ప్రత్యేకంగా ప్రొఫెషనల్ డాన్సర్లే గుర్తొచ్చేవారు. ఆ పాటల్లో వాళ్లు కనిపిస్తేనే హిట్ అనే స్టాండర్డ్ ఉండేది. కానీ కాలం మారింది. ఇప్పుడు అదే సినిమాలో హీరోయిన్‌గా నటించిన నటీమణులే ఐటం సాంగ్స్‌లోనూ స్టెప్పులేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఒకే సినిమాలో హీరోయిన్ పారితోషికంతో పాటు స్పెషల్ సాంగ్ ఫీజు కూడా అందుకుంటూ డబుల్ లాభం పొందుతున్నారు.ఈ ట్రెండ్‌కు అనుగుణంగానే గత కొన్నేళ్లుగా సమంత, కాజల్ అగర్వాల్, తమన్నా, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు ఐటం పాటల్లో కనిపించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఇదే ట్రెండ్ బలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా పెద్ద సినిమాల్లో ఐటం సాంగ్ అంటే స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది.

ఈ క్రమంలోనే 'నేషనల్ క్రష్'గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా కూడా ఈ దారిలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ డెబ్యూ 'గుడ్‌బై'లో నటిగా మెప్పించిన ఆమె, తర్వాత వచ్చిన 'థామా' చిత్రంలో నటనతో పాటు స్పెషల్ సాంగ్‌లోనూ తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంది. ఆ పాట తర్వాత రష్మికపై ఐటం భామగా కూడా డిమాండ్ పెరిగింది. దర్శక, నిర్మాతలు "హీరోయిన్‌గా తీసుకున్నా, ఐటం సాంగ్‌కు కూడా ఒప్పించొచ్చు" అనే ధీమాతో ఆమె వైపు చూస్తున్నారనే టాక్ వినిపించింది. కానీ ఇదే సమయంలో రష్మిక ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాను నటిగా అయినా, ఐటం భామగా అయినా కేవలం ఇద్దరు దర్శకుల సినిమాల్లో మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని, అంతకుమించి ఈ విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరు దర్శకులు ఎవరో మాత్రం ఇప్పుడే వెల్లడించలేనని, సరైన సమయంలో తానే చెబుతానని చెప్పిందట. దీంతో రష్మిక ఐటం పాటల విషయంలో స్పష్టమైన హద్దులు పెట్టుకున్నారనే చర్చ మొదలైంది.

ఈ నిర్ణయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్మికపై భారీ ఆశలు పెట్టుకున్న కొంతమంది దర్శకులు ఈ షరతులతో కాస్త నిరాశకు గురైనట్లు సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో ఆమెకు ఉన్న క్రేజ్‌ను ఎన్‌క్యాష్ చేసుకోవాలని చాలామంది ప్లాన్స్ వేస్తుండగా, ఈ కండీషన్ వాళ్లకు షాక్ ఇచ్చిందని టాక్.అయితే రష్మిక మాత్రం ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉంది. తెలుగులో లేడీ ఓరియెంటెడ్ సినిమా 'మైసా'లో కీలక పాత్రలో నటిస్తుండగా, విజయ్ దేవరకొండ 14వ సినిమాలోనూ హీరోయిన్‌గా ఎంపికైంది. మరోవైపు బాలీవుడ్‌లో 'కాక్‌టెయిల్ 2' వంటి పెద్ద ప్రాజెక్ట్‌లో నటిస్తోంది. నటిగా, డాన్సర్‌గా తనను తాను విభిన్నంగా ప్రెజెంట్ చేసుకుంటూనే, అవసరమైతేనే ఐటం పాటలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలన్నదే రష్మిక స్ట్రాటజీగా కనిపిస్తోంది.



# రోజులో 16 గంటలు పని.. బిస్కెట్లు తినే బతికా..



కష్టాలు దాటుకుని సక్సెస్‌ను ఆస్వాదిస్తున్న తారలు ఎంతోమంది ఉన్నారు. వారిలో బాలీవుడ్ హీరో విక్రాంత్ మాస్సే ఒకరు. చిన్న వయసులోనే బండెడు కష్టాలు చూశానంటున్న ఈయన తాజాగా వాటిని ఓ సారి గుర్తు చేసుకున్నాడు. విక్రాంత్ మాస్సే మాట్లాడుతూ.. 16 ఏళ్ల వయసులో తొలిసారి కెమెరా ముందుకు వచ్చాను. అప్పటివరకు కాఫీ షాప్‌లో పని చేశాను.

**రోజులో 16 గంటలు పని**

నా చదువు ముందుకు సాగాలంటే ఆ ఉద్యోగం చేయడం తప్పనిసరి. ముంబైలోని ఓ రెస్టారెంట్‌లో కూడా పని చేశాను. అదే సమయంలో ఓ డ్యాన్స్ గ్రూప్‌కు అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్‌గా వర్క్ చేశాను. ప్రతిరోజు నాలుగు లోకల్ ట్రైన్స్ మారేవాడిని. 16 గంటలు పనిచేసేవాడిని. పార్లీజీ బిస్కెట్, నీళ్లు.. ఈ రెండింటితోనే కడుపు నింపుకునేవాడిని. తర్వాత నేనొక షో చేశాను. దానికోసం దాదాపు 8 నెలలపాటు కష్టపడ్డాను.

**డబ్బు కూడా సగమే..**

తీరా ఆ షో ప్రసారమే కాలేదు. పైగా నాకు ఇవ్వాల్సిన డబ్బు కూడా సగమే ఇచ్చారు. నా కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరయిందని చాలా బాధపడ్డాను. కొన్నేళ్ల తర్వాత ఆ షోను అర్ధరాత్రి టీవీలో ప్రసారం చేశారు. ఇలాంటి సమస్యలు యాక్టర్స్‌కు చివరి నిమిషం వరకు తెలియవు. అయితే ఈ షో కోసం నేనెంత కష్టపడ్డానో గుర్తించిన ఓ మహిళా నిర్మాత తన బ్యానర్‌లో పనిచేసే అవకాశాన్ని కల్పించింది. అలా బుల్లితెరకు.. అక్కడినుంచి వెండితెరకు పరిచయమయ్యాను అని గుర్తు చేసుకున్నాడు.

**సీరియల్, సినిమా**

విక్రాంత్ మాస్సే.. బాలికా వధు (చిన్నారి పెళ్లి కూతురు), ఖుబూల్ హై వంటి సీరియల్స్‌లో యాక్ట్ చేశాడు. సినిమాల్లో రాణించాలన్న ఆశతో బుల్లితెరకు గుడ్‌బై చెప్పాడు. లూటేరా చిత్రంతో 2013లో తొలిసారి వెండితెరపై కనిపించాడు. 12th ఫెయిల్ మూవీతో ఏకంగా జాతీయ అవార్డు అందుకున్నాడు. ప్రస్తుతం ఓ రోమియో సినిమా చేస్తున్నాడు. షాహిద్ కపూర్, తృప్తి డిమ్రి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా ఫిబ్రవరి 13న విడుదల కానుంది.





# బ్రిటీషర్లపై పోరాడిన వీరుడిగా విజయ్ దేవరకొండ

గత కొన్నాళ్లుగా సినిమాలైతే చేస్తున్నాడు గానీ సరైన సక్సెస్ మాత్రం విజయ్ దేవరకొండకు దొరకట్లేదు. గతేడాది 'కింగ్డమ్'తో వచ్చాడు గానీ అదే సీన్ రిపీటైంది. ప్రస్తుతం రెండు మూవీస్ చేస్తున్నాడు. వాటిలో ఒకటి 'రౌడీ జనార్ధన' కాగా మరొకటి రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో చేస్తున్నాడు. ఇప్పుడు ఆ పీరియాడిక్ ప్రాజెక్టుకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. ఇందులో విజయ్ సరసన రష్మిక హీరోయిన్‌గా నటిస్తుండటం విశేషం.

విజయ్ దేవరకొండ కొత్త సినిమాకు 'రణబాలి' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. 1876-78 మధ్య రాయలసీమ ప్రాంతంలో జరిగే స్టోరీతో దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆ కాలంలో భారతదేశానికి వచ్చిన బ్రిటీషర్లు.. హిట్లర్ చేసిన దానికంటే ఎంత పెద్ద మారణహోమం సృష్టించారు. ఏకంగా 45 ట్రిలియన్ డాలర్లు దోచుకోవడం, 40 ఏళ్లలో 100 మిలియన్ల మంది చావులకు కారణమవడం.. ఇలాంటి చాలా విషయాలు సినిమాలో ఉండబోతున్నాయని అనౌన్స్‌మెంట్ వీడియోతో చెప్పకనే చెప్పేశారు.

ఇందులో విజయ్.. బ్రిటీషర్లపై పోరాడిన రణబాలి అనే వీరుడిగా కనిపించనున్నాడు. రష్మిక.. జయమ్మ అనే పాత్ర పోషించింది. 'మమ్మీ' ఫేమ్ ఆర్నాల్డ్ ఓస్లో ... సర్ థియోడర్ హెక్టర్ పాత్ర చేశాడు. బాలీవుడ్ ఫేమ్ అజయ్ అతుల్ సంగీతమందిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబరు 11న ఇది పాన్ ఇండియా వైడ్ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఫిబ్రవరిలో విజయ్-రష్మిక పెళ్లి చేసుకోబోతున్నారని రూమర్స్ అయితే వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే వీళ్లిద్దరూ భార్యభర్తలుగా నటించిన తొలి సినిమా ఇదే అవుతుంది. గతంలో వీళ్లిద్దరూ గీతగోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలు జంటగా చేశారు.

# రవితేజ కొత్త సినిమా.. అదిరిపోయేలా టైటిల్



రవితేజ పుట్టినరోజు సందర్భంగా నేడు (జనవరి 26) కొత్త సినిమాతో పాటు ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. క్రేజీ దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి ఇరుముడి (Irumudi) అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. స్వామియే శరణం అయ్యప్పా అంటూ తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో అయ్యప్పమాల ధరించి రవితేజ ఉన్నారు. చేతిలో మరో చిన్నారిని ఎత్తుకుని ఆయన కనిపించారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తుంది. జీ.వీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ అంతా తండ్రీకూతుళ్ల బంధం గురించి ఉండనుందిని టాక్.. తన కూతురిని రక్షించుకునేందుకు ఎంతవరకైనా వెళ్లే ఒక తండ్రిగా రవితేజ కనిపిస్తారని తెలుస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ గతంలో నిన్నుకోరి (2017), మజిలీ (2019), ఖుషి (2023) వంటి ప్రేమకథా చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. రవితేజ కోసం కాస్త రూట్ మార్చి ఓ థ్రిల్లర్ కథతో రానున్నాడు. పాన్ ఇండియా రేంజ్‌లో 2026లోనే ఈ మూవీ విడుదల కానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com